రవీంద్ర నగలు
బంగారు కవరింగ్
నాణ్యమైనవి
రవీంద్ర గోల్డు కవరింగ్ వర్క్స్ (REGD)
పిఠాపురం రోడ్డు, మచిలీపట్నం-2. ఆంధ్ర.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESOI RARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 175

కేవలం రూ. 1-00 మాత్రమే
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను చాలవేయడం
శిరస్సును చల్లగా నుంచుతుంది

విజయవాడ, శుక్రవారం 26-9-1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

సభాపతిపై అవిశ్వాస ప్రతిపాదనకు 11 మంది తెలంగాణా సభ్యుల నోటీసు

14 రోజుల వ్యవధి ఇవ్వనందున చర్చ విఫలమైందని కొందరి ఆక్షేపణ

తీర్మాన ప్రతిపాదకుల ఉద్దేశ్యాలపై తర్జనభర్జన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబర్ 25:

సభాపతి శ్రీ బి. సి. సుబ్బారెడ్డిపైన అవిశ్వాసాన్ని వెల్లడిస్తూ, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పదకొండు మంది ప్రత్యేక తెలంగాణా శాసనసభ్యులు ఒక తీర్మాన ప్రతిపాదన కోసం నోటీసు పంపడం పైన యివాళ రాష్ట్ర శాసనసభలో దాదాపు గంటసేపు ఘర్షణ జరిగింది.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన కోసం శాసనసభ 77 వ నిబంధన క్రింద సభ్యులు నోటీసు యిచ్చారని, సభలో ప్రశ్నోత్తరాల సమయం అనంతరం సభాపతి ప్రకటించినప్పుడు, రాజ్యాంగం ప్రకారం స్పష్టంగా 14 రోజుల నోటీసు యివ్వవలసి వున్నదని, యీ నోటీసు విషయంలో అలా జరగలేదు గనుక నోటీసును త్రోసివేయాలని అన్ని పక్షాలకు చెందిన సభ్యులు అనేకమంది గట్టిగా వాదించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడంలో సభాపతికి హానికలిగించాలనే దురుద్దేశ్యం వున్నట్లు కూడా వారు ఆరోపించారు.

అవిశ్వాస తీర్మానం నోటీసుపైన శ్రీయుతులు పి. నరసింగరావు, ఎం. బాగారెడ్డి, కె. అమ్మరెడ్డి, ఎం. ఎం. హషీమ్ (కాం), సత్యనారాయణ, లక్ష్మీనరసింహారెడ్డి (ఇండి), టి. పురుషోత్తమరావు (స్వ), బద్రీ విశాల్‌పిట్టి (ఎస్. ఎస్. పి), భూమారావు (స్వ), శ్రీమతి సుమిత్రాదేవి (కాం), శ్రీమతి జె. ఈశ్వరీ బాయ్ (రిపబ్లికన్) సంతకాలు చేశారు.

ఈ నోటీసులోని అంశం గురించి పక్షనాయకులు ఆలోచనలు చేయబడినవని, యిందు గురించి విధివిధానం వ్యవహరించాలో సభ అభిప్రాయాన్ని తెలుసుకోవగోరుతున్నామని సభాపతి అన్నారు.

వెంటనే శ్రీ సి. వి. కె. రావు (ఇండి) ఒక అత్యవసరం లేవదీస్తూ, సభ్యులను రోజుల నోటీసు యివ్వాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ, దానిని ఖాతరు చేయకుండా సభ్యులు నోటీసు పంపారంటే; వారిదర్శ దురుద్దేశ్యంతో కూడుకున్నదని విదితమవుతున్నదని అన్నారు.

బడ్జెట్ సమావేశంలో అనేక యిబ్బందులు

(మిగతా 2 వ పేజీలో)

సూడాన్ రైల్వే రాయబారం నాయకుడు శ్రీ సుహ్రవర్ధ్ హాసీబ్ (కుడినుంచి నాల్గవవారు), కేంద్ర రైల్వేమంత్రి డాక్టర్ రామసుభాగ్ సింగ్ ఈ నెల 22 వ తేదీ చర్చలు జరిపారు.

11 మంది రైలు ప్రయాణీకుల హత్య

అహమ్మదాబాదువద్ద అల్లరిమూకల చర్య

బొంబాయి, సెప్టెంబరు 25: అహమ్మదాబాదుకుమారు 5 మైలోమీటర్లదూరంలో అంబ్లియుపన్ రైల్వే స్టేషన్‌వద్ద ఈ మధ్యాహ్నం ఢిల్లీ—అహమ్మదాబాదు జనతా ఎక్స్‌ప్రెస్ బండిపై జరుగుమూకదాడిలో పదిమంది ప్రయాణీకులు మరణించినట్లు నేటి రాత్రి ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

మరణించిన 11 మంది జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులేనని, వారిలో ముగ్గురు స్త్రీలు కూడా ఉన్నారని తెలిసింది.

సుమారు 200 మంది జనం రైలు బండిని ఆపి దాడి చేశారని, రైలులు రక్షణగా వస్తున్న కొద్ది మంది సాయుధ రక్షకులు అంతమంది జనం రావడంతో నిస్సహాయంగా ఉండిపోవలసి వచ్చిందని కూడా తెలియవచ్చింది.

సుమారు నిమిషంకు పైగా ఆగిన అనంతరం బండి అహమ్మదాబాదుకు బయలుదేరింది.

—:o:—

మణిపూర్ మంత్రి వర్గ పతనానికి కారణాలు

ప్రధాని వివరణ

లక్నో, సెప్టెంబరు 25: మణిపూర్‌లో ఎనిమిది మాసాలుగా పని చేస్తున్న కోయిరంగ్ సింగ్ మంత్రివర్గం పడిపోవడానికి కారణం చాలా కాలంగా అక్కడి కాంగ్రెసువాదులలో ఉన్న తగవులేనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ అన్నారు.

కొహిమాదుంచి అహమ్మదాబాదు వెడుతూ ఇక్కడ కొద్ది సేపు ఆగినప్పుడు శ్రీమతి గాంధి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్‌లో కాంగ్రెసువాదులమధ్యవిభేదాలను ఇదివరకే పరిష్కరించివుండవలసిందని అన్నారు

గుంటూరుజిల్లా తుఫాన్‌బాధితుల సహాయానికై విరాళాలు: రామకృష్ణ మిషన్ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 25:

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలు విపరీతమైన తుఫాను బాధకు లోనైన విషయం అందరకు తెలిసిన సంగతే.

తుఫాను బాధితుల సహాయార్థం ఆంధ్రపత్రిక "ఆంధ్రా సైక్లోన్ రిలీఫ్ ఫండ్" పేర ఒక నిధిని ప్రారంభించివున్న విషయం గూడా తెలిసిందే.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వదాన్యులు "ఆంధ్రపత్రిక" ప్రారంభించిన "ఆంధ్రా సైక్లోన్ రిలీఫ్ ఫండు"కు ఉదారంగా విరాళాలు పంపారు ఇంకా పంపుతున్నారు.

కాగా తుఫాను బాధితుల సహాయార్థం అయిన ఈ నిధి క్రింద తలపెట్టిన కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టే బాధ్యతను వారు రామకృష్ణా మిషన్‌కు అప్పగించారు. అందుకు రామకృష్ణా మిషన్ సంతోషంతో అంగీకరించింది. ఈ కార్యక్రమం క్రింద తుఫాను సందర్భాన సంభవించిన వరదలలో పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిన కుర్తుల గ్రామం ప్రజల పునరావాసం కోసం గుంటూరుజిల్లా చీరాలలో 80 గృహాలు నిర్మించే పని చేపట్టబడింది.

ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించడానికి ఇంకా నిధులు అవసరం అవుతాయి. అందువలన దేశంలోని వదాన్యులు, కారుణికులు ఉదారంగా విరాళాలు యిచ్చి ఈ సత్కార్యాన్ని సఫలం జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

విరాళాలు పంపేవారు ఈ క్రింది చిరునామాలకు పంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

(1) ప్రధాన కార్యదర్శి, శ్రీ రామకృష్ణ మిషన్, బేలూర్ మఠ్, హూగ్లీ జిల్లా, పశ్చిమ బెంగాల్.

(2) ఆంధ్ర సైక్లోన్ రిలీఫ్‌ఫండ్, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ, మద్రాసు.

(3) అధ్యక్షులు, శ్రీ రామకృష్ణమఠం, మద్రాసు 4

(4) కార్యదర్శి, శ్రీ రామకృష్ణ మిషన్, పిఠాపురం, రాజమండ్రి-1.

(5) కార్యదర్శి, శ్రీ రామకృష్ణ మిషన్, మహారాణిపేట, విశాఖపట్నం-2.

(6) కార్యదర్శి, శ్రీ రామకృష్ణ సమితి, గాంధీనగర్, విజయనగరం-3.

(7) కార్యదర్శి, శ్రీ రామకృష్ణ మఠం, 170, జేగంపేట, హైదరాబాదు.

స్వామి రఘునాథానంద
(రామకృష్ణ మిషన్)

అహమ్మదాబాద్ అల్లరులపై ఉన్నతాధికార విచారణ

ప్రధాని వెళ్లడి: కర్ఫ్యూ లేని ప్రాంతం సందర్శనకు

అకస్మాత్తుగా శ్రీమతి గాంధీ రాక

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 25: అహమ్మదాబాద్‌లో జరిగిన మత కలహాలపై ఉన్నతాధికార విచారణను జరిపించాలని గుజరాత్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రధాని శ్రీమతిగాంధి నేడిచ్చట ప్రకటించారు.

వారం రోజులుగా తీవ్ర దేవుర్జన్య చర్యలకు లోనై అల్లకల్లోలంగా వున్న అహమ్మదాబాద్ నగరంలో కారులో తిరిగిన తరువాత శ్రీమతి గాంధి గుజరాత్ మంత్రివర్గంలో చర్చలు జరిపారు. ఆ తరువాత ప్రధాని విలేకరులతో ప్రసంగిస్తూ పై ప్రకటన చేశారు.

అహమ్మదాబాద్ సందర్శించాలని శ్రీమతి గాంధి హఠాత్తుగా నిర్ణయించి యిచ్చటకు వచ్చారు. ఆమెకు విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

దేవుర్జన్య చర్యలతో కల్లోలితమైన అహమ్మదాబాద్ నగరంలో పరిస్థితి స్వయంగా పరిశీలించే నిమిత్తం, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి సాయంత్రం అక్కడకు వచ్చారు.

విమానం నుంచి దిగిన తక్షణమే ఆమె కల్లోలిత ప్రాంతాలకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ, ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్, నగర మేయర్ శ్రీ సరోత్తమ్ ఆవేరి, సైనిక, పోలీసు ఉన్నతాధికారులు ఆమె వెంట వెళ్లారు.

విమానాశ్రయం నుంచి వారిలో అతి వేగంగా బయలుదేరిన కారు, గేటువద్ద మలుపు తిరగబోతూ ఒక పోస్టుగ్రాఫీసు డీ కొన్నది. భద్రతా సిబ్బంది ఆ పోస్టుగ్రాఫీసు లేవదీసి, ఒక వాహనంలో ఎక్కించి హడావుడిగా ఆసుపత్రికి పంపివేశారు.

ప్రధానికి స్వాగతమివ్వడానికి కర్ఫ్యూ నిబంధనలు రోడ్లపై బయటకు కూడా లేవు. దాని ప్రజలు తమ యిండ్ల కిటికీల వద్దకు, బాల్కనీల వద్దకు పరుగెత్తుకు వచ్చి ఆమెను చూసి హర్షధ్వనాలు చేశారు.

సల్లఅంచు తెల్లచీర ధరించిన శ్రీమతి గాంధి ఆమెను తీసుకు వచ్చిన పైలట్‌కు దగ్గర ప్రత్యేక విమానం 'పుష్పక్' నుంచి స్వయంగా క్రిందికి దిగి టాపులు కారులో ఎక్కారు. ఆమె కోహిమా నుంచి హెలికాప్టర్‌లో జోర్హాట్ వచ్చి అక్కడ నుంచి ఆ విమానంలో యిక్కడకు వచ్చారు.

కల్లోలిత ప్రాంతాలలో పర్యటించిన

(మిగతా 2 వ పేజీలో

మళ్ళీ ప్రమశిక్షణను అతిక్రమిస్తే పార్టీ నుండి బర్తరఫ్

నిజంగప్పు హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబర్ 25: మళ్ళీ యీసారి కాంగ్రెసు వాదులు ఎవరైనా క్రమశిక్షణను అతిక్రమిస్తే వారు పార్టీ నుండి తొలగించబడగలరని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ప్రకటించారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశంలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ జరిగి పోయిందేదో జరిగి పోయిందనీ యీసారి ఎవరైనా క్రమశిక్షణను అతిక్రమిస్తే వారు పార్టీ సభ్యత్వాన్ని కోల్పోతారని హెచ్చరించారు.

మణిపూర్‌లో కాంగ్రెసు మంత్రివర్గం పతనం కావటంపై ఆయన వ్యాఖ్యానిస్తూ అంతరాత్మ ప్రబోధ ఫలితాలు యిలాగే వుంటాయని అన్నారు.

గాంధి శతజయంతి సందర్భంగా

రాష్ట్రంలో సక్సెస్ ఖైదీల విడుదల సమస్య లేదు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 25

నిరోధక చట్టం క్రింద రాష్ట్రంలో అరెస్టు చేయబడిన సక్సెలైట్లను కాని, ఇతర కేంద్ర జైళ్ల కింద దౌర్జన్య చర్యలలో పాల్గొన్నందుకు అరెస్టు చేయబడిన వారిని గాని గాంధి శతజయంత్యుత్సవ సందర్భంలో ప్రస్తుతం విడుదల చేసే ప్రశ్న ఉత్పన్నం కాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పష్టం చేశారు.

సంఘ విరుద్ధమనీ, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా సక్సెలైట్ల చర్యలు వుండటం మూలంగానే వారిలో దొరికిన వారిని నేరనిరోధక చట్టంక్రింద అరెస్టు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో తెలంగాణా, సక్సెలిబరీ ఉద్యమాల సందర్భాలలో వరుసగా 206, 36 మందిని నేరనిరోధక చట్టంక్రింద అరెస్టు చేశామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

136 మంది తెలంగాణా వాదులను ప్రభుత్వం తనకు తానుగానే విడుదల చేసింది, 64 మందిని విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం ఆదేశించినదని, మిగిలిన 39 మందిని ఖైదీ సలహా సంఘం విడుదల చేసినదని, సక్సెలైట్లలో ఆరుగురిని ఖైదీ సలహాసంఘం విడుదల చేసిందని ఆయన వివరించారు.

తెలంగాణావాదులను ఏ కారణాలవలన నిర్బంధంలోకి తీసుకోవలసి వచ్చిందో చెప్పడం వల్ల ప్రయోజనం ఖర్చు, ప్రజాక్షేమంగా వుండదాని ముఖ్యమంత్రి సందేహం వెలిబుచ్చారు.

నిర్బంధంలోకి తీసుకున్న కారణాలను ప్రధాన న్యాయస్థానానికి ప్రభుత్వం నివేదించినదని, ఇప్పుడు సభలో చెప్పడానికి అభ్యంతర మేమిటని శ్రీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

సభలో చదవడంవలన అనవసరంగా కాలం వృథాఅవుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అనగా, సభబల్లపై పెట్టించవచ్చునని శ్రీ లక్ష్మణ్ సూచించారు.

కొన్ని సందర్భాలలో కొందరు వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకోవడానికి ప్రభుత్వం చూపించిన కారణాలు రాష్ట్ర ప్రధాన

(మిగతా 4 వ పేజీలో

అహోరాత్రాలపై ప్రస్తుత కంట్రోళ్లు కొనసాగే సూచన

— కేంద్రప్రభుత్వ ధోరణి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:

అహోరాత్రాలు కంట్రోలు విషయంలో ప్రస్తుత మార్గాలిక విధానాన్ని మరికొంత సంవత్సరంపాటు కొనసాగించడానికి కేంద్రప్రభుత్వం సుముఖంగా వున్నట్లు తెలిసింది.

ప్రస్తుత విధానం రైతులకు గిట్టుబాటు అయిన ధర అభివృద్ధిచేయడానికే కాక, పంట సమృద్ధిగా వండినప్పుడు ధరలు పడిపోకుండా నిరోధించడానికి కూడా తోడ్పడిందని భావిస్తున్నారు. అహోరాత్రం విషయంలో స్వయం సమృద్ధిని సాధించే కృషిలో ప్రోత్సాహకర ప్రధాన అంశంగా ఉన్నది. ప్రస్తుత విధానం అహోరాత్రాల అవాంతర సర్వత్ర సేకరణకు కూడా తోడ్పడింది.

శనివారం నాడు ఇక్కడ జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే వైఖరి వ్యవసాయం సరుకుల ధరల సంఘం అభిప్రాయాలకు దాదాపు అనుగుణంగా ఉండగలదని భావిస్తున్నారు.

సేకరణ ధరలు ఆమోదించిన స్థాయి కంటే ఎక్కువగా ఉండే పరిస్థితి రాకపోతే సరుకు అండజేత బోనస్, ఎగుమతి బోనస్ అను రకాలు చేయాలని వ్యవసాయ సరుకుల ధరల సంఘం చేసిన సిఫారసులను రాష్ట్రాలు ప్రధానంగా ఆక్షేపణ వ్యక్తం చేయలేదు.

ఉత్పత్తి విషయంలో అనుసరిస్తున్న విధానం గూర్చి కూడా ముఖ్యమంత్రులు చర్చిస్తారు. ఈ ఏడాది చక్కెర అత్యధికంగా ఉత్పత్తి (35 లక్షల టన్నుల మేరకు పైగా) కావడానికి కారణమని చెప్పబడుతున్న పెట్టిన కంట్రోలు పద్ధతి మరికొంత కాలం కొనసాగవచ్చునని అనుకుంటున్నారు.

ఆహార విధానం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచరణాత్మకమైన వైఖరిని అనుసరించ గలదనీ, "ఇప్పటి ఏడాది కూడా స్థూలంగా ఇప్పటి విధానమే కొనసాగుతుందనీ, అయితే అవసరమైన సర్దుబాట్లు జరుగుతాయనీ కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ తమ శాఖ తాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో చెప్పినట్లు తెలిసింది.

రైతులకు గిట్టుబాటు అయిన ధర అభివృద్ధి చేయడంతో పాటు పట్టణాలలోని ప్రజలకు సరుకులైన ధరలకు ఆహార ధాన్యాలు [illegible] కేంద్ర ప్రభుత్వం [illegible] శ్రీ జగ్జీవన్ రామ్ తెలిపారు.



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము - ప్రజా పనుల శాఖ
టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలుచేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు క్లాసు III కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి.

రిజిస్టర్డు కంట్రాక్టర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారి కార్యాలయమునకు 28—10—69 వ తేదీ సాయంకాలము 4—00 గంటలలోగా అందునట్లుగా పంపవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము 4—30 గంటలకు తెరువబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములను సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో పనిచేయు వేళలో తేది 22—10—69 నుండి 25—10—69 వరకు ప్రతి ఒకటికి రు. 15—45 న.పై. చొప్పున రుసుము చలానాద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్నం డివిజను, విశాఖపట్నం వారికి చెందునట్లుగా P.W. XXXVII రెవిన్యూలో రుసుము నెల్లించి చలానాను టెండరు పత్రములో జతపరిచి పొందవచ్చును. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారముల దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 21—10—69.

నెం.	పని పేరు	బయానా డిపాజిట్టు	కాంట్రాక్టు	టెండరు ఫారం ధర
	విశాఖపట్నం జిల్లాలో, చింతపల్లి తాలూకా శ్రీపురము గ్రామము వద్ద పాట్టిపిట్ట వాగునకు చెరువు నిర్మించుట.	రు. 2750/—	రు. 32	రు. 15—45

సూపరింటెండింగు ఇంజనీరు
వాల్తేరు సర్కిలు.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

1969—71 కాలములో 24 వెల కాలు నుద్యాలలోకి యూర్జులో ప్యూయల్ హాండ్లింగ్ పనికి సీలుచేసిన టెండర్లు 24—10—69 తేది సా. 3—00 గంటలవరకు ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడును.

షెడ్డు పేరు	ధరావతు	2 సం.లకు హాండిల్ చేయవలసి సుమారు పరిమాణము	2 సం.లకు కాంట్రాక్టు సుమారు విలువ	కాంట్రాక్టు కాల పరిమితి
నంద్యాల	రు. 3000	48,000 టన్నులు	రు. 59,000	1—12—1969 నుండి 30—11—1971 వరకు

2. ధరావతును డివిజనల్ సేమ్మాన్ రు, విజయవాడ వారికి 23—10—1969 కు. 3 గంటలవరకు పంపించవలెను.

3. నిర్ణీత టెండరు ఫారములను ఈ క్రింది సంతకపుదారునినుంచి స్వయంగా 23—10—69 తేది ఎ. 3 గంటలవరకును, పోస్టుద్వారా 17—10—69 వరకును పొందవచ్చును. ఇందుకుగాను టెండరు ఫారముల బదులుక్రింద రు. 5—00 లను (తిరిగి జమరాదు) డివిజనల్ సెమ్మాన్, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికి చెల్లించి రసీదును ఈ క్రింది సంతకపుదారునికి దాఖలుపర్చవలెను.

4. టెండర్లతోపాటు ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సి సర్టిఫికేటు జతపర్చుకున్న యెడల వరకు టెండర్లు పరిశీలించరు.

5. టెండర్లను 24—10—1969 తేదీన మ. 3—30 గంటలకు హాజరైన టెండర్లకు లేదా వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షమున ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమున తెరచెదరు. ఏ కారణము తెలుపబడకయే ఏ టెండరును లేక అన్నింటిని నిరాకరించుహక్కు ఈ క్రింది సంతకపుదారునిచే రిజర్వు చేసుకొనబడినది.

డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్)
దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ.

పౌర విమాన శాఖ

పౌరవిమానశాఖలో 34 ఏరోడ్రోమ్ ఆపరేటర్లు—గ్రేడు—I. ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మొత్తం ఖాళీలో 11 షెడ్యూలు కులములకు 4 షెడ్యూలు తెగలకు కేటాయించబడినవి. తక్కినవి రిజర్వు చేయబడలేదు.

జీతం స్కేలు : రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300 మరియు కేంద్రప్రభుత్వ రేట్లప్రకారము సాధారణ అలవెన్సులు.

అర్హతలు : (1) సైన్సు ప్రాధాన్యముగా ఇంటర్మీడియెట్. కాని అభ్యర్థులు పి పి ఎల్ & పి పి ఎల్ వగైరా లైసెన్సులు, ఇంజినీరింగ్ డిప్లమో వగైరా అనుమతి పొందిన సాంకేతిక అర్హతలు వున్నవారి విషయములో పై అర్హత డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌వారు తగ్గించుటకు అవకాశము కలదు. (2) నిర్ణీత మెడికల్ స్టాండర్డు కలిగి వుండవలెను. ముఖ్యంగా కంటిచూపు. ఇది నిర్ణయ చేసినంతకాలము స్పష్టముగా వుండవలెను. వయస్సు : 18—25 సంవత్సరములు. షెడ్యూలు కులములు/తెగల అభ్యర్థులకు 30 సంవత్సరములవరకు అనుమతించెదరు.

ఎన్నికైన అభ్యర్థులు ఒక అంతర్జాతీయ లేక ప్రముఖ విమానాశ్రయములో మరియు అలహాబాదులోని సివిల్ ఏవియేషన్ ట్రైనింగ్ సెంటరులో అబ్-ఇన్షియో ప్రాక్టికల్ ట్రైనింగ్‌కోర్సు పూర్తిచేయవలెను. కోర్సు చివరన నిర్ణీతపరీక్షలు ఉత్తీర్ణులు కావలెను. శిక్షణ కాలపరిమితి సాధారణముగా 9 మాసములు వుండగలదు. కాని అభ్యర్థుల నడవడికను బట్టి ఈ కాలపరిమితిని 24 నెలలవరకు కూడా పొడిగించబడవచ్చును.

శిక్షణ కాలములో ఎట్టి అలవెన్సులు లేకుండా నెలకు ఎనభై రూపాయల వంతున (ఫిక్సెడ్) స్టైపెండు అనుమతించెదరు. శాశ్వత కేంద్రప్రభుత్వ సిబ్బందిగా నున్నవారు ట్రైనీలుగా రిక్రూట్ అయినప్పుడు అందుకు సంబంధించిన నిబంధనలకు వారివేతనము సరిచేయబడును.

శిక్షణ ప్రారంభమునకు ముందు, అభ్యర్థులు తాము శిక్షణ ముగిసిన పిమ్మట ఈశాఖలో కనీసము 5 సంవత్సరములు పనిచేయగలమని రు.2000/—లకు స్యూరిటీ బాండు నువ్వవలసియుండును.

విజయవంతముగా శిక్షణ ముగిసిన పిమ్మట అభ్యర్థులు భారతదేశంలోని ఏ విమానాశ్రయంలోనైనను ఉద్యోగంలో పనిచేయవలసి యుండును.

అర్హతలువున్న అభ్యర్థులు తమకు సమీపమునగల ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజిలో రిజిస్టరు చేసుకొని, తమ దరఖాస్తులను నేరుగా కార్యాలయములోనే ఈ ప్రకటనమ వారికి అందుకార్డ 19 అక్టోబరు 1969 లోగా దాఖలుపర్చవలెను. దరఖాస్తులలో:—పేరు, ఇంటిపేరు, కులము, పుట్టిన తేది, స్వంతఊరు, రాష్ట్రం, విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు, ఇతర అర్హతలు, అనుభవము వగైరా వివరములు తెలియపర్చవలెను.

మెట్రిక్యులేషన్, హయ్యర్ సెకండరీ, ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ల అటెస్టు చేసిన నకలీలు జతపర్చవలెను.

కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, ఢిల్లీ రీజియన్ వారిచే ఢిల్లీలోనూ, బొంబాయి రీజియన్ వారిచే బొంబాయిలోనూ, నాగపూర్/కలకత్తా రీజియన్ వారిచే కలకత్తాలోనూ, నాపాతి, మద్రాసు రీజియన్ వారిచే మద్రాసులోనూ ఇంటర్వ్యూ, ప్రాథమిక పరీక్షనిర్వహించబడును.

షెడ్యూలు కులములు/తెగల అభ్యర్థులకు ఈ క్రింది విధంగా ప్రయాణ బత్తెము చెల్లించెదరు:—అభ్యర్థి సాధారణ నివాసమునకు సమీప రైల్వేస్టేషను నుంచి లేదా వారు స్వచ్ఛముగా ప్రయాణము మొదలు పెట్టిన స్టేషనునుంచి ఇంటర్వ్యూ స్థలమునకు సమీపమైన పోర్టుమీద పాసింజరు రైలులో సింగల్ తర్డుక్లాసు రైలుచార్జి, రాసుపోను చెల్లించబడును. ఈ ప్రయాణ దూరం ఒక్కొక్క వైపు కనీసము 80 కిలోమీటర్లకు తగ్గరాదు. రైలు సౌకర్యలేని ప్రదేశములలో రోడ్డు ప్రయాణమునకు ఖర్చుపైన బస్‌ఛార్జీకాని లేదా అనుమతింపబడిన ప్రత్యామ్నాయ నిబంధనలలో ప్రభుత్వ సిబ్బందికి అనుమతించబడు తక్కువరేటు రోడ్డు వైపైనదానిని ఏది తక్కువగావుంటె, ఆ ప్రకారము, ప్రయాణ దూరం ఒక్కొక్కవైపునకు 32కిలోమీటర్లకు తగ్గకుండా వుండే పక్షంలో చెల్లించడము జరుగుతుంది.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లద్వారా మాత్రమే దాఖలైన దరఖాస్తులు పరిశీలించబడుగాయి. ఈ కార్యాలయమునకు సరాసరిగాని లేదా డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారి కార్యాలయమునకుగాని, కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్‌వారి కార్యాలయములకుగాని పంపిన దరఖాస్తులు పరిశీలించరు.

davp 631(64 /69

కార్‌డైట్ ఫ్యాక్టరీ, అరువంకాడు (నీలగిరీస్)

20,000,00 లీటర్ల డీజిలు ఇంధనం (ఫ్రీ టేబ్) స్పెసిఫికేషన్ IND/ME/432 (సదారం) సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు తేది 21—10—69వరకు ఉచితంగానివ్వబడుచుండును. ఇతర వివరములకు 24—9—69 తేదీ గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను. davp 685(/199)/69

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

కొబ్బరితోట జంక్షన్ నుండి వాల్తేరు స్టేషన్ లేబర్ క్వార్టర్స్ వరకు బైపాస్ రోడ్ వేయు పనికై అనుభవము గలిగియున్న కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారిచే 9—10—69 తేదీ సా 3 గంటల వరకు అందుకొనబడుచున్న పక్షాన టెండర్లు అదేరోజు సా 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కనవలసినవారు ఆఫీసు పని చేయు ఏ దినమునందైనను టెండరు పెట్టు ఒకటికి రు. 10 (పదిరూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి (పోస్టేజీ చార్జీలతోసహా) చెల్లించి పొందిన రసీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారినుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు ఏండ్ల లోగా ఇటువంటి పనులు రు. 85,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన ఋజువును తమ దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపని ఎడల టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టు ద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు 15 (పదిహేను రూపాయలు మాత్రం) పాకింగ్ మరియు పోస్టు ఖర్చులకు కలిపి చెల్లించి పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం : రు. 2,00,449

ఎస్ సుబ్బారావు
చీఫ్ ఇంజనీర్.

విశాఖపట్టణం పోరు ట్రస్టు
టెండరు నోటీసు

పోర్టరు పార్కునందు గెస్టు హౌస్ నిర్మాణముచేయు పనికొరకు అనుభవముగల గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టుట్రస్ట్‌వారిచే 7—10—69 తేదీ మ. 3—00 గంటల వరకు అందుకొనబడి అదేరోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కనవలసినవారు ఆఫీసు పని చేయు ఏ దినమునందైనను టెండరు పెట్టు ఒకటికి రు. 15 (పదిహేను రూపాయలు) మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్‌వారికి చెల్లించి పొందిన రసీదును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు ఏండ్ల లోగా ఇటువంటి పనులు రు 2,01,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన ఋజువును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపని ఎడల టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టు ద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు 15 (పదిహేను రూపాయలు మాత్రం) పాకింగ్ మరియు పోస్టు ఖర్చులకు కలిపి చెల్లించి పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం : రు 2,00,449

ఎస్ సుబ్బారావు
చీఫ్ ఇంజనీర్.

కంచికచెర్ల శ్రీకన్యకాపరమేశ్వరీ నెం. 2 జిన్ ఫ్యాక్టరీ లిమిటెడ్
గుంటూరు.

కంపెనీల చట్టము 1956 సెక్షను 640 బి ననుసరించి

నోటీసు

ఈ క్రింద తెలిపిన విషయములకు గాను కంపెనీల చట్టములోని 269 సెక్షను క్రింద ఈ కంపెనీ కేంద్రప్రభుత్వపు సర్టిఫికేటు పొందుటకు ఈ కంపెనీకి చెందిన వాటాదారులందరికి నోటీసు ఇవ్వబడుచున్నది.

1. శ్రీఅమాసుంబర్లు వెంకటరావు గారిని 15—1—69నుండి 24—1—69 వరకు తిరిగి నియమించుట,

2. శ్రీ కె.బాపారావుగారిని 25—1—69 నుండి 11-7-69 వరకు నియమించుట.

3. శ్రీ సోమువెంకటసుబ్బారావు (జజ్జూరు) ని 12—7—69 నుండిని పై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లుగా పై తెలిపిన కాలములలో నియమించుట.

తేది 14—7—69 తేదీన జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో సరియు తేదీనుంచి శ్రీ సోము వెంకట సుబ్బారావును కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు నియమిస్తూ రిజల్యూషన్ ఆమోదించబడినది.

సెక్షను 198 క్రింద తెలియజేయడమేమనగా, సెక్షను 309 క్రింద పొందాలో సున్న ప్రతి మేనేజింగ్ డైరెక్టరుకు తాను పని చేసిన కాలములో సంవత్సరమునకు కనీస ప్రతిఫలంగా రు. 200 వంతును ఇవ్వుటకుకూడా కేంద్రప్రభుత్వము అనుమతి నైకొనవలసి యున్నది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్.



దాటవేసే వైఖరి వల్ల పేర్పాటు తప్పదు

మాజీమంత్రి శ్రీరామచంద్రారెడ్డి హెచ్చరిక

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి

హైదరాబాద్, సెప్టెంబర్ 25: తెలంగాణాసమస్య పరిష్కారాన్ని ప్రభుత్వం దాటవేస్తే తప్పనిసరి పరిస్థితి ఏర్పడవచ్చునని మాజీమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో హెచ్చరించారు.

సమస్య పరిష్కారానికిచ్చిన అనేక అవకాశాలను ప్రభుత్వం జారవిడిచిందని శ్రీ రామచంద్రారెడ్డి ఆరోపించారు.

తెలంగాణాలో ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితిని గురించి నేడు కూడా శాసనసభలో చర్చ కొనసాగింది.

ఈ చర్చకు 29వ తేదీన ముఖ్యమంత్రి సమాధానమిస్తారని, అదే రోజున తీర్మానంపై చర్చను ప్రతిపక్ష నాయకులు ముగింపు చేస్తారని సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

నేడు చర్చను మాజీమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభిస్తూ ఉద్యమాన్ని అణచివేయడంవల్ల ఏ సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: పెద్ద మనుషుల ఒప్పందాన్ని కొందరు అపహాళన చేశారు. దాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి లోపాలు జరిగాయని వాటిని సవరించవలసిన అవసరం ఉందని అందరు అంగీకరించారు.

లోపాలు పేరుకుని పోయినందున ఆందోళన వచ్చింది. లోపాలు పెరిగినందునే శ్రీ వి.బి.రాజు శ్రీ లక్ష్మణ్ బయటకు వచ్చారు.

1969 జనవరి 19వ జరిగిన ఒప్పందాన్ని ప్రాంతీయ సంఘం నివేదికలను అమలులో పెట్టవలసిన అవసరం ఉంది.

(మిగతా 5 వ పేజీలో)

సలుగురు నక్సలైటుల అరెస్టు
విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 25: ఏలూరుకు చెందిన తిప్పాని వెంకట్రావు అనే టి. వి. సుదర్శన్, ఖమ్మంజిల్లా కొత్తపట్లికి చెందిన సుంకర ప్రభాకరరావును, గుంటూరుజిల్లా ఉండవల్లికి చెందిన కళ్ళం ప్రకాశరెడ్డి, ఏలూరుకు చెందిన తిప్పాని శ్రీరామమ్మ అనే అరుణను ఎక్సలైటులకోసం చేసిన దాడిలో అరెస్టు చేశారు. విజయవాడలోని అయోధ్యా నగర్‌లోని వారి రహస్య స్థలం పై 23, 24 తేదీల రాత్రి జరిగిన దాడిలో వారిని అరెస్టు చేయడం జరిగింది. విజయవాడ పట్టణ పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ డి. వి. నరసింహమూర్తి, ఇన్‌స్పెక్టర్లు శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ ఆర్.నాగయ్య, శ్రీ కె. ఎస్. ఎస్. రెడ్డిల సమక్షంలో యీ దాడి జరిపారు. శ్రీకాకుళంలోని గిరి జన ఉద్యమంలో పాల్గొనడానికి వారు సన్నాహాలు చేస్తుండగా యీ దాడి జరిగింది.

ఒక లైసెన్సు లేని రివాల్వరు, 20 రివాల్వరు రవుండ్లు, 15 డైనమైటులు, పేలుడు పదార్థాలు, 50 కిలోల పటాకులు, 40 కిలోల సోడియం క్లోరేట్, 35 కిలోల సాల్ట్ వారివద్ద ఉంది. జ్యుడిషియల్ కస్టడీలో వారిని ఉంచారు.

నాగభూమిలో శాంతి సాధనావశ్యకత

కోహిమా సన్నాహసభలో ప్రధాని వివరణ: శ్రీమతి గాంధీకి నాగా పజల ఘనస్వాగతం

కోహిమా, సెప్టెంబరు 25: నాగభూమిలో ప్రభుత్వంగా ఏర్పడిన జరుపుకున్న ప్రధాని శ్రీమతి గాంధి నిన్నటిట ప్రసంగిస్తూ, రాష్ట్రంలో శాంతిని కాపాడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత ప్రధానమంత్రి యీ ప్రాంతాన్ని పర్యటించటం యిదే ప్రథమం.

కాల్పుల విరమణ గడువు ప్రతి పక్షం పొడిగించటం కాక, కాల్పుల విరమణను శాశ్వతం చేయాలని కోరుతూ డా. ఆరమ్ నాయకత్వంలో శాంతి సంఘం ప్రధానికి ఒక పత్రం సమర్పించారు.

నాగ భూమిలో మామూలుపరిస్థితి నెలకొనటానికి నాలుగు అంశాల కార్యక్రమాన్ని వీరు యీ పత్రంలో పేర్కొన్నారు. శాంతి సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, అజ్ఞాత నాగాలలోని రెండు వర్గాల ప్రతినిధులు పాల్గొనాలని వీరు సూచించారు.

శాశ్వత కాల్పుల విరమణను ప్రధాని సమంగా పున్నారని అయితే నాగాలలో ఒక వర్గం పై విదేశీ ప్రభావం పడితే అది శాంతికి విఘ్నం కలిగిస్తుందని ప్రధాని చెప్పినట్లు డా. ఆరమ్ అన్నారు. కెరెడ్ లాంగ్రా నాయకత్వంలో చర్చి నాయకులు ప్రధానిని కలుసుకున్నారు.

అనేక గంటలు ఆలస్యంగా ప్రధాని శ్రీమతి గాంధి నిన్న మధ్యాహ్నం యిక్కడకు చేరుకున్నారు. దిమా పూరునుండి బయలుదేరి అమ్ హెడ్‌క్వార్టర్ మంచు వలన తిరిగి వెనుకకు వెళ్ళి పోయింది. అక్కడినుంచి రోడ్డుపై కోహిమా బయలుదేరే విషయం అవిడ అధికారులతో చర్చించగా అధికారులు ఆ ప్రయత్నాన్ని వారించారు.

ఒక గంట సేపు అక్కడ వేచి వుండి ఆ తరువాత ప్రధాని హెడ్‌క్వార్టర్‌లో కొండపైకి దిగారు.

సుమారు 15 వేల ఎంది మంచులో ప్రధాని కొరకు గంటల తరబడి కాచుకుని వుండి నిరాశచెంది తిరిగి వెళ్ళారు. వారంతా ఎదానికి సమ్మేళనం జరిగిన ఫుట్‌బాల్ ఆట స్థలానికి చేరారు. ఇంత పెద్ద సమావేశం కోహిమా చరిత్రలో ఎన్నడూ జరుగలేదు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీమతి గాంధి సమాధానం యిస్తూ జేశ ప్రగతిలో పాలు పంచుకోవలసిందిగా నాగ ప్రజలను ఉద్బోధించారు. ప్రతి రాష్ట్రం కేంద్రాన్ని నిధుల కొరకు వత్తిడి చేస్తున్నదనీ, ఉన్న నిధులను ఎంచిపెడితే పేదరికాన్ని పంచటమే అవుతుందనీ, అందుకనిపంచిపెంపుడలకు కృషి చేయాలని శ్రీమతి గాంధి అన్నారు.

నాగ భూమిలో శాంతి లేకపోతే ఉత్పత్తి దెబ్బతింటుంది. నాగ భూమికి ప్రస్తుతం ఒక కోటి కర్మాగారం మంజూరు అయింది. ఆకొత్తని పరిశ్రమలు ఆలించగలవు అని ప్రధాని అన్నారు.

ప్రధాని ప్రసంగం ఆంగ్లంలో నాగ ప్రజల స్వాగతం జరిగింది. నృత్యకారులకు ప్రధాని బహుమతులు యిచ్చారు.

—o—

కోయంబత్తూరు, సెప్టెంబరు 25 : ఇక్కడకు దగ్గరలోని మాట్టుపాలెం లో స్థిరపడిన నిమ్మకాయరసం కలిపే త్రాగిన సుమారు కార్మికులు మరణించారు.

అహ్మదాబాద్‌కు ప్రధాని పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం కోహిమాలోని సమావేశంలో అహ్మదాబాద్ బయలుదేరి వెడుతున్నారు. అక్కడ కార్యక్రమం ప్రకారం నేడు రాజధానికి తిరిగివస్తారని ఉన్నది.

అహ్మదాబాద్‌లో పరిస్థితిని పరిశీలించేందుకుగాను ప్రధానమంత్రి తమ కార్యక్రమం మార్చుకున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న గుజరాత్ ముఖ్యమంత్రితో టెలిఫోన్‌లో మాట్లాడి రాష్ట్రంలో పరిస్థితిని గురించి తెలుసుకొన్నారు. అమె నేడు కోహిమాలోని కార్యక్రమం పూర్తి చేసుకుని అహ్మదాబాద్ వెడతారు. రేపు ఉదయం అమె ఢిల్లీ తిరిగి వస్తారు.

పోలీస్ కాల్పులలో ఇద్దరికి గాయాలు

ఆనంద్, సెప్టెంబర్ 25 : ఇక్కడ దహేజ్ వద్ద చర్యలకు దిగిన ఆల్కలీమాకాలను వెదజల్లేట్టుటకు నేడు సైనిక సిబ్బంది రెండు సార్లు కాల్పులను జరుపగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

దీనిత నిన్న ఇక్కడకు కూడా వ్యాపించిన కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

యువజనులకు రాష్ట్రపతి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 25: యువజనులు శీఘ్రతర దేశాభ్యుదయం కోసం కుల, మత, భాష, ప్రాంత మత తత్వాలకు అతీతంగా నిలిచి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలలో నిమగ్నులు కావాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ ఉద్బోధించారు.

భారత జాతీయ కార్మిక కాంగ్రెసుపార్టీ విభాగం నిర్వాహక కార్యదర్శి శ్రీ కె. ఎం. ఖాన్ నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ సమైక్యతా వాదులు కొందరు రాష్ట్రపతి భవనంలో శ్రీ గిరిని కలిసినప్పుడు పై ఉద్బోధ చేస్తూ చిత్తశుద్ధితో కార్యదీక్షతో వారి, వారి సాంఘిక బాధ్యతలను నిస్వార్థంగా యువతరం నిర్వర్తించినప్పుడే దేశకట్టడిన తమం నిర్మాణించుకొనడం సాధ్యమవుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రపతిని కలిసిన సమ్మట శ్రీ ఖాన్ పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతున్నందుకు శ్రీ గిరి సంతోషాన్ని వెల్లడించారనీ, ఆశీ ప్రశాంతత పూర్తిగా పునరుద్ధరింపబడగలదనీ ఆశిస్తు ఆయన వ్యక్తపరిచారనీ చెప్పారు. తెలంగాణా సమస్య లోతుపాటులను గురించి తెలుసుకున్నామనీ, ఆర్థిక సంబంధమైన అంశాలు ఈ సమస్య ఉత్పన్నం కావడానికి ఎక్కువగా కారణమైనాయని రాష్ట్రపతి అన్నారనీ శ్రీ ఖాన్ తెలియజేశారు.

అహ్మదాబాదు సంఘటనలపై రాష్ట్రపతి నివారాన్ని వ్యక్తపరిచారనీ, పరిస్థితి ప్రస్తుతం మెరుగుగా ఉన్నందుకు సంతోషాన్ని తెలిపారనీ కూడా శ్రీ ఖాన్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్రతను కాపాడడంకోసం నెలకొల్పబడిన తెలంగాణా ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచడంకోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ, ప్రస్తుత ప్రశాంతత వలన చక్కని తరుణం ఏర్పడినది గనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణా సమస్యను త్వరితంగా పరిష్కరించాలనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన కొనసాగాలనీ ఈ ప్రతినిధివర్గం శ్రీ గిరికి విన్నవించింది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎస్. రామచంద్రారెడ్డి, ఎం.చెంకూరి, మీర్‌కమాలుద్దీన్ ఆలీఖాన్, మీస్‌ఖాద్రీ, జి. నారాయణ రెడ్డి గారలు ఉన్నారు.

—o—

శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు సక్సలైటుల అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 25: శ్రీకాకుళం జిల్లా అత్తిలి కొండలలోని బొడ్డగూడ వద్ద ఆదివారంనాడు యిద్దరు సక్సలైటులు అరెస్టు అయినట్లు యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి నిలిచిన సమాచారాన్నుబట్టి తెలుస్తున్నది.

అక్కడి సక్సలైటులు దాక్కున్నారని సమాచారం తెలిసి పోలీసులు గారింపు చర్యక్రమం ప్రారంభించారు. సక్సలైటులు దాడులు చేశారు. పోలీసులు గాలింపు కొనసాగించారు. ఇద్దరు అరెస్టు అయినారు. రలుగురు పరారయినారు.

సంచికచెర్ల శ్రీకన్యకాపరమేశ్వరీ నెం. 2 జిన్ ఫ్యాక్టరీ లిమిటెడ్
గుంటూరు.

కంపెనీల చట్టము 1956 సెక్షను 640 బి ననుసరించి

నోటీసు

ఈ క్రింద తెలిపిన విషయములకు గాను కంపెనీల చట్టములోని 269 సెక్షను క్రింద ఈ కంపెనీ కేంద్రప్రభుత్వపు సర్టిఫికేటు పొందుటకు ఈ కంపెనీకి చెందిన వాటాదారులందరికి నోటీసు ఇవ్వబడుచున్నది.

1. శ్రీఅమాసుంబర్లు వెంకటరావు గారిని 15—1—69నుండి 24—1—69 వరకు తిరిగి నియమించుట,

2. శ్రీ కె.బాపారావుగారిని 25—1—69 నుండి 11-7-69 వరకు నియమించుట.

3. శ్రీ సోమువెంకటసుబ్బారావు (జజ్జూరు) ని 12—7—69 నుండిని పై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లుగా పై తెలిపిన కాలములలో నియమించుట.

తేది 14—7—69 తేదీన జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో సరియు తేదీనుంచి శ్రీ సోము వెంకట సుబ్బారావును కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు నియమిస్తూ రిజల్యూషన్ ఆమోదించబడినది.

సెక్షను 198 క్రింద తెలియజేయడమేమనగా, సెక్షను 309 క్రింద పొందాలో సున్న ప్రతి మేనేజింగ్ డైరెక్టరుకు తాను పని చేసిన కాలములో సంవత్సరమునకు కనీస ప్రతిఫలంగా రు. 200 వంతును ఇవ్వుటకుకూడా కేంద్రప్రభుత్వము అనుమతి నైకొనవలసి యున్నది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్.

ఇస్లామిక్ మహాసభ నుంచి భారతదేశం మినహాయింపు

రాబత్, సెప్టెంబరు 25:

ఇస్లామిక్ అధినాయక మహాసభ మిలిసిన సమావేశాలనుంచి భారత్‌ను మినహాయించడం జరిగింది.

భారత్ పాకిస్తాన్ శత్రుత్వం మూలంగా అధినాయక సభ ముగింపు అలస్యమయింది.

దీని ప్రతిఫలంగా నేడు జరిగే అధినాయక సభ ముగింపు సమావేశంలో భారత ప్రతినిధివర్గం పాల్గొనలేదు.

26 ఇతర ముస్లిం ప్రతినిధి వర్గాల నాయకులు గతరాత్రి సమావేశై ఇస్లామిక్ సమాఖ్యలో కలిసి మహాసభలో పాల్గొనే హక్కు భారత ప్రభుత్వానికి లేదన్న పాకిస్తాన్ వాదాన్ని బలపరచాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి హాజరు కావద్దని భారత్‌కు ముందుగానే ఎలా ఆహ్వానించారు.

ఈ ప్రత్యేక సమావేశం భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున 5.15 గంటలకు ముగిసింది. అక్కడనుంచి 26 దేశాల అధినేతలు, ప్రభుత్వ నాయకులు సరిగా రెండవ హౌస్ రాజ చేసే విడ్కోలు విందుకు హాజరు కావడానికి రాజప్రాసాదానికి వెళ్లారు.

అనుకోకుండా జరిగిన పై ప్రత్యేక సమావేశంలో తీవ్ర వ్యాగ్యుద్ధం సంభవించినట్లు అభిజ్ఞవర్గాలవారు

రిజిస్ట్రేషన్
(ఓడ్రూరు, ఎం—పెన్ — పేటెంట్లు — రిజిస్టులు — కాపీలు — లేబుళ్లు — ఆర్టిస్టిక్ పనికి అతిలోకంగా ఇవ్వబడును. రిజిస్ట్రేషన్ పొందుటకు వారితో సంప్రదించండి. వివరములు ఉచితముగా తెలియును.
D. R. Swamy, Teynampet Madras—18. Phone: 443629

రాపిడ్ టిక్కెట్లు
తమిళనాడు మీ తరఫున రాష్ట్రాలలోటికెట్లు పొందుటకు సంప్రదించండి. 2.30 5 కు రు. 5—30. 100 కు రు 95/- బ్యాంకు డ్రాఫ్ట్ / MO పంపండి. (మీ రేయాకు అమ్ము (లేదా పంపండి కావాలి) Jai Trading Corporation, P.B 442, Madras-5

వైద్యము
మీ పిల్లలు మీ మాట వినకపోతే మీ పిల్లలకు మీ మాట వినేలా చేయగలరు. Weekly Homoeopathic Mession, Mandi Dabwali (Haryana)

రాపిడ్ టిక్కెట్లు
తమిళనాడు లాటరీ టిక్కెట్లు 2 కి 2—30, 5 కి 5—30. 100 కు రు 95/- బ్యాంకు డ్రాఫ్ట్ / MO పంపండి. సిద్ధార్థ ట్రేడింగ్ కంపెనీ, పి.బి 3758 6, మౌంట్ రోడ్, మద్రాసు—2.

ప్రేమ గాథ....



ప్రిన్స్ బ్లూ బ్లేడ్ పై కథకు
సరికొత్త ఆకర్షణ చేకూర్చును

శుభ్రంగా, మెత్తగా షేవింగ్ చేసుకొనుటకై
ఫూరో కార్బన్ అంచుల బ్లేడ్‌నే వాడండి
మా ఇతర ఉత్పత్తులు :



RMA PR 70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

పశ్చిమ్ (కెయిల్) ఎస్ డి పి మిక్చర్ మరియు ఎస్. పి. కె. మిక్చర్ (కాబలసిన మొత్తం పరిమాణం సుమారు 25 టన్నులు) సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు పెట్టదలచిన కంపెనీలు పై రెండు రకములను విజయనగరం మరియు అరకు వద్ద సప్లయి చేయుటకు విడి విడిగా టన్ను ఒకటికి రేటు తెలుపవలెను. సప్లయి చేయుటకు సుమారు ఎంత కాలం కావలసియుండునో కూడ తెలుపవలయును. టెండర్లు తేది 3—10—1969 సా॥ 5 గంటల వరకు అందుకొనబడి, 4—10—69 తేది ఉ॥ 11 గంటలకు క్రింది సంతకపు దారువిచేగాని లేక వారి ప్రతినిధిచేగాని తెరువబడును. (సం) సి. ఎస్. రావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్,
ఫీల్డ్ కన్సర్వేషన్ డివిజన్, విజయనగరం.

టి. టి. డి. కో ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్, తిరుపతి
వేలం అమ్మకము నోటీసు

తేది 27—9—69 (శనివారం ఉ॥ 10 గంటలకు తిరుపతి టి. టి. డి. కో ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ ఆవరణము నందు బాగా గోనెలు, టిన్నులు, డిల్‌పుడ్ పెట్టెలు మరియు ఇంకా అనేక రకములైన చిల్లర అయిటములు ఇవి క్రింది పంతకము దారునిచే బహిరంగ వేలములో విక్రయింపబడును.

వేలము షరతులు మరియు నిబంధనలు మామూలు ప్రకారమే వుంటగలవు.

సుమారు పరిమాణములు
బాగా గోనెలు — 6000
బాగా టిన్నులు — 3000
డిల్ పుడ్ పెట్టెలు — 100
ఇతరములైన అనేక రకములు
(సుమారు అర లక్షన్ లాట్లు)
కే. ఆనంతాచార్యులు,
కార్యదర్శి.

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

నేటి 16 వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరులు, ఖమ్మంజిల్లాలు బ్రహ్మాండమైన తుఫానుదెబ్బకు గురియైనవి. వర్షాలు పడలేదు సంవత్సరాలు అయినప్పటికి నష్టం వాటిల్లినది. చేతికి వచ్చిన పంటలు చేలమీదనే దెబ్బతినిపోయాయి. ఇళ్లు, పశువులు, మనుష్యులు సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి. వేలకొలది నిర్వాసితులైనారు. అనేకులు తమ పొలములకు బాధ కలిగినదని ఆవేదన చెందినారు. ఈ బాధకులోనైనవారికి ఎవరి శాయశక్తిని వారు సహాయం చేయుటం మానవీయమైన వర్తనం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధి ప్రారంభం చేసినది. బాధలో వున్న లోటు కూడా పులకు లోనినట్లు సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్రప్రజలకేకాక, యావద్భారత ప్రజలుకూడా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మా విశ్వాసం. ప్రతి విరాళము పంపినవారి పేరు తోనూ ప్రకటించబడుతుంది. విరాళాలు మొత్తాలను ఆంధ్రపత్రిక 7, అంబుజాట్లు వీధి, మద్రాసు—1 కిగాని, గాంధీనగరం, విజయవాడ—3 కి గాని పంపించవచ్చును.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై "ఆంధ్ర క్లాక్సన్ రిలీఫ్ ఫండ్" వ్రాసి, కరాచేసేవారు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

25.9.69 న ఆంధ్రపత్రిక విజయవాడ కార్యాలయమునకు అందిన విరాళములు.

పిల్లలపర్తి వెంకటశివరావు కృష్ణాసోపులూరులు, తెనాలి	5—00
24—9—69 న ఆంధ్రపత్రిక కార్యాలయమునకు అందిన విరాళములు	
ఫెమిడి, కిల్లారు ఆర్.ఎస్.,	
అనంతపురంజిల్లాసుండి డి. బాబూరావు, ఎమ్. అల్లాబక్స్ వసూలు చేసి పంపిన విరాళాల వివరాలు :	
ఎమ్. అల్లాబక్స్	2—00
కె. హెచ్. బాబూరావు.	2—00
జి. పాపయ్యపిరాసాబు.	2—00
ఎస్. మదారుసాబు.	2—00
కె. గౌరవ్.	2—00
కె. మూబుసాబు.	3—00
అంకటి వెంకటేశులు.	10—00
కె. జాలిరెడ్డి.	5—00
కీపుల పొద్దిప్ప.	2—00
ఎస్. కిస్టూరిరంగయ్య.	5—00
మూల సకసయ్య.	5—00
పుప్పిపల్లి వెంకప్ప.	2—00
బద్వేలిచిన్నవెంకటరెడ్డి, గణపాలపల్లి	4—00
జి. వర్గంరావు.	1—00
బర్మన్ బాషాసాబు.	2—00
ఎమ్. కుల్లాయప్ప.	2—00
కె. చెన్నకేశులు.	2—00
ఎస్. జామా.	1—00
ఎస్. ఫకీర్జిన్ సాబు.	3—00
వి. పల్లప్ప.	2—00
డ్రయివరు పోచప్ప.	3—00
క్లీనరు జమా.	1—00
క్లీనరు నంజప్ప.	1—00
కె. సోపలింగారెడ్డి.	2—00
నాగసముద్రం కిల్లపదినుబ్బారాయుడు.	2—00
వి. రంగనాయకులు	5—00
టి. శివారెడ్డి.	10—00
పై.పి. నారాయణరెడ్డి.	2—00
బుల్లూరు వెంకటరమణయ్య.	5—00
కె. సత్యనారాయణ.	2—00
పి. మునెయ్య.	2—00
పొంపల్లి వెంకటరమణప్పకొత్తపల్లి	3—00
వి. రోహిణి కుమార్.	4—00
ఆర్. భాజాపాషేన్.	2—00
డ్రయివరు హనుమంతాచారి.	2—00
కె.పి. బుడ్డిబీరావు	2—00
తంబళ్లపల్లి దాయక్రిష్ణారెడ్డి	2—00
బి. తిప్పప్ప.	5—00
ఎమ్. లక్ష్మీ నారాయణ బుల్లూరు	2—00
టి. జాలిప్ప గుత్తేపల్లి.	2—00
మొత్తం :	1,65,052-37

ప్రకటన
ఒక ఆంబాసిడర్ కారుకు ఎక్స్టెండెడ్ గా ఒక జీపు స్టేషన్ వాగన్ కావలెను. సంప్రదించండి లతీఫ్ సింగ్, టెలిఫోన్: 33571, ఎక్స్‌టెంషన్ 16. లిట్టో హోటల్, పిల్లోల్టు ప్యాలెస్ హైదరాబాద్—1.

టెండరు నోటీసు
Ro. A. 11. 9827/69 D/ 24-9 69
తుఫాను బాధితులకు ఉచితముగా సప్లయి చేయుటకుగాను వెదురు బొంగులు విసిమిది లక్షలకు పైగా గుంటూరు డిపో వద్ద పోగు చేయబడి ఉన్నవి. ఈ డిపో రెడ్డిపాలెం అప్పర్ సిగ్నల్ దగ్గర యున్నది. ఇష్టపడువారు పర్సరావుపేట, విజయవాడ, పల్నాడు, నర్సారావుపేట, గుంటూరు, తెనాలి, రేపల్లె తాలూకాలలోనున్న అందులోని కొన్ని పెంటర్లకున్న సరకు నమూనా బొంగులు లారీ ఒకటికి రెండు చొ॥ బొంగులు లోడు చేసి కొనిపోయి దించుటకు పైలు 1కి లారీ రేటున్న మరియు బొంగులలోడు చేయుటకు దార్జీ రుసుము టెండరు మూలకముగా తెలియపర్చవలెను. సరకు టెండర్లు ఈ క్రింద పంతకము దారైన గుంటూరు జిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటువారిచేత 4—10—69 తేది మధ్యాహ్నం 3 గంటలలోపల సీల్డు కవరులో చేర్చవలెను. ఆ రోజున 3 గంటల తరువాత వచ్చిన టెండర్లు అంగీకరించబడవు.
(సం) టి జె. సాలమన్,
పర్ కలెక్టర్

పండీఘర్ పై
ఆందోళన
పంజాబ్‌లో ఐక్య సంఘటన
ఏర్పాటుకు కృషి
అమృత్‌సర్, సెప్టెంబరు 25 : చండీఘర్‌ను, భాక్రా సంగర్ ప్రాజెక్టును, పంజాబీ భాష మాట్లాడే ప్రజలుగల ఇతర ప్రాంతాలను పంజాబ్‌లో చేర్చాలని కోరుతూ ఆందోళన చేయడంకోసం రాష్ట్రంలోని కొన్నిరాజకీయ పక్షాలతో కలసి ఐక్య సంఘటనను, ఏర్పాటు చేయాలని అకాలీదళ్ కార్యవరణ సంఘం నిర్ణయించింది.
ఇందుకోసం వెనువెంటనే అన్ని పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా పంజాబ్ పి. ఎస్. పి. అధ్యక్షుడు సర్దార్ హరభజన్ సింగ్‌ను సంఘం కోరింది.
కపూర్‌సింగ్ బహిష్కరణ
అకాలీ పార్టీనుంచి శ్రీ సింగ్‌ను బహిష్కరించడంతో భటేండా, తారాసింగ్ వర్గాల మధ్య జరుగుతున్న వివాదం తారస్థాయికి చేరింది.
కపూర్‌సింగ్ పక్షీయులు కోరుతున్నారు.
హర్యానాలో అఖిల పక్ష
సమావేశం
రోహతక్, సెప్టెంబర్ 25 : చండీఘర్ సమస్యపై ఆందోళన ప్రారంభించాలని అకాలీదళ్ చేసిన నిర్ణయాన్నిగురించి చర్చించేందుకు హర్యానా అఖిలపక్ష కార్యవరణ సంఘం సెప్టెంబరు 26 న తదితర సమావేశం తలపెట్టింది.

పొల్లాచీ వద్ద
గూడ్సు ప్రమాదం
మద్రాసు, సెప్టెంబరు 25 : పొల్లాచీ కోవిలపాలయం స్టేషన్ సమీపంలో ఒక గూడ్సు రైలుకు చెందిన ఆరు బోగీలు బుధవారం తెల్లవారుజామున పట్టాలు తప్పినవి. ఇంజిన్ మాత్రం సురక్షితంగా మిగిలింది. ఎవరికీ ఎటువంటి గాయాలు తగలలేదు. రాకపోకలు కొద్ది సేపు నిలిచిపోయినవి.

ఇందిరాగాంధీ సోషలిస్టు పంథా

అమెరికా రాయబారి కీటింగ్ సమర్థన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టిన సోషలిస్టు ఆర్థిక విధానాలను భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ కెనెత్ కీటింగ్ బలపరచారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:

న్యూయార్క్ టైమ్స్ పత్రిక విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ కీటింగ్ పై విధంగా పేర్కొన్నారు.

భారతదేశం కమ్యూనిస్టుల చేతులలోకి పోకుండాను, లేదేపడగా మితవాదశక్తులు నాయకత్వాన్ని స్వీకరించకుండాను, స్వేచ్ఛాపరులు పార్టీగానూ కాకుండాను స్వేచ్ఛాయుతమైన ప్రభుత్వం కొనసాగడానికి ఇందిరాగాంధి విధానమే పరిష్కార మార్గమని అయిన చెప్పారు.

శ్రీ కీటింగ్ ఇంకా యిలా చెప్పారు :

"శ్రీమతి ఇందిరాగాంధి కమ్యూనిస్టు కాదని నా దృఢాభిప్రాయం. కమ్యూనిస్టుల తరఫున ఆమె పనిచేయడంలేదు. స్వేచ్ఛాయుతమైన, స్వతంత్రమైన ప్రభుత్వంపట్ల అమెకు గట్టి విశ్వాసం వున్నది. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలపట్ల కూడా ఆమెకు విశ్వాసం వున్నది. సోషలిజానికి, కమ్యూనిజానికి మధ్య ఎంతో వ్యత్యాసం వున్నది. దూరదృష్టిగల పాలకులలో ప్రస్తుతమున్న అధిక జనాభాగల దేశంలోనైనా ప్రజాస్వామ్యం భద్రంగా వుండాలంటే ప్రభుత్వం మధ్యేమార్గాన్ని అవలంబించడం అవసరం. శ్రీమతి ఇందిరాగాంధి ఈ పంథానే చేపట్టి ప్రదర్శిస్తున్నారు.

"అమెరికాలోగనుక బ్యాంకులను జాతీయం చేస్తే నేను అంగీకరించకపోవచ్చు. కాని భారత దేశంలో అతివాద దృష్టితో మధ్యేమార్గాన్ని అనుసరించడంవల్ల, అసంఖ్యాక ప్రజల అవసరాలను గుర్తించడంలను వున్నట్లయితే వీటన్నిటికి దారితీస్తుంది. కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటు కావడానికి దారితీస్తుంది. లేదా మితవాద శక్తుల నాయకత్వాన పైనికి పాలనను కూడా దారితీయవచ్చు.

"కాంగ్రెసు పార్టీలో వృద్ధవాదులు కల్పంపై శ్రీమతిగాంధీ పోరాటంలో విజయం సాధించారు. ఇది హర్షదాయకమైన విషయం. కాంగ్రెసుపార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఆమె గొప్ప నేర్పు ప్రదర్శించారు. గతజూలైలో జరిగిన సంఘటనలలో శ్రీమతిగాంధి తన ప్రత్యర్థులను తిరుగుముఖం పట్టించి వారిని చేశారు. అప్పటినుంచి వారు నెమ్మదిగానే వున్నారు.

మాట్లాడేతూరిపై పోలీసు కాల్పులు

కాలికట్‌లో చర్య

కాలికట్, సెప్టెంబరు 25: జిల్లా రెవెన్యూ కార్యాలయంముందు ఒక పోలీసు కానిస్టేబుల్ మొన్న ఆర్థరాత్రివేళ గాలిలో రెండుసార్లు కాల్పులు జరిపాడు. ప్రక్కనే వున్న టాక్సీ డ్రయివర్లను తీవ్రంగా మాట్లాడుకోవడంవల్ల కానిస్టేబుల్ మొదట అడిగాడు. వారు విన్నపోవడంతో కాల్పులు జరిపాడు. కానిస్టేబుల్‌ను నిర్బంధించి, వైద్య పరీక్షకు పంపారు.

వినోదసంస్థా మెగాస్టార్ న
2 వ వారం
విజయవాడ.శ్రీనివాసమహల్
వైజాగ్.నవనవల్లాచిత్రాలయ
గుంటూరు.లక్ష్మీప్లాజా
రాజమండ్రి.అశోకమహల్
షమ్మీకపూర్.సుజిత.ప్రాణ్ జయంతి.ఓమెహమూద్ నటించిన
తుమ్హే అచ్ఛా కౌన్ కహే
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం శంకర్ జైకిషన్
దేఖో తుమ్హే అచ్ఛా కౌన్ కహే
దర్శకత్వం ప్రమోద్ చక్రవర్తి
ఈస్ట్‌ఇండియా ఫిల్మ్స్
MOULIE

మీ శ్రీవారిని
ఊరంతటిలో
అందమైన
దుప్పటుల మీద
పవ్వళించుటకు
ఆహ్వానించండి

వట్టి శెల్లని దుప్పటులే వడకకు చేసుకోవడం పాతకాలపు పద్ధతి! రోజాలు, మామిడి పింగెళ వమూనాలు, లేతరంగులు, అందమైన ఖారలున్న బోంబే డైయింగ్ దుప్పటులు ఎన్నుకోండి. రంగులు, ప్రింటులు ఉన్నాయని మీరు ఎక్కువ డబ్బు పెట్టవలసిన అవసరం లేదు. ధరలు వాస్తవానికి మాత్రమే. మీ వడకగదికి శోభ నిచ్చే ఈ దుప్పటులు ఎంతో మెత్తగ ఉంటాయి; ముద్దొచ్చే ప్రింటులు, రంగులకళ ఎన్నటికీ తగ్గిపోవు!



B.D. 9213

బోంబే డైయింగ్

డిస్ట్రిబ్యూటర్స్: కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్, 3/4 గోడౌన్ వీధి, మద్రాసు-1

ప్రత్యేక స్టాకిస్టులు చెల్లారామ్ గ్యాన్‌చంద్ బాలాజీరోడ్, మద్రాసు, * కిషన్‌చంద్ చెల్లారామ్, మౌంట్‌రోడ్, మద్రాసు—1 *నానిక్ స్టోర్సు, చైనాబజార్, మద్రాసు—1.
*జవరతి ట్రేడింగ్ కంపెనీ, 49/2 రాయపేట హైరోడ్, సంస్కృత కళాశాల సమీపం, మైలాపూరి, మద్రాసు—4 * వసిమ్, 31, పాండిబజార్ టి.నగర్, మద్రాసు—17, * వారాయణ, 104, బిగ్‌బజార్, తిరుచి * చెల్లారామ్స్, కమర్షియల్ రోడ్, పూణె * నిర్మల్ కళాస్ కిషన్‌చంద్ చెల్లారామ్, రాజామార్కెట్, ఎవెన్యూ రోడ్, బెంగుళూరు—2. * జె. ఎ. సీటెక్స్ టైల్స్, మూసిమార్కెట్, బెంగుళూరు. * చెల్లారామ్, 5—9—275 ఆబిడ్ రోడ్, హైదరాబాద్ (ఎ. పి.) * భగేచంద్ అండ్ సన్, 786—2, మల్లాన్ బజార్ (కోటిఎక్స్‌టెండ్) హైదరాబాద్ (ఎ.పి.). * సిల్‌బాక్, 2—4—6—7 ఎం. జి. రోడ్, సికింద్రాబాద్. అర్జెక్స్ సిల్క్స్, జి. డి. పోస్టేల్ రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ—2. * సిల్‌ప్యాలెస్, విశాఖపట్నం. * న్యూటెక్స్, 3వ లైను, బ్రాడీపేట గుంటూరు—2 * పి. పి. లోయిస్ అండ్ సన్, ఎం. జి. రోడ్, ఎర్రగుంటపల్లి, * ఎస్. కోదేర్, బ్రాడీపేట, ఎర్రగుంటపల్లి.

వెంటనే
బయలుదేరి
వేగంగా వెళ్లుటకు

మీ బరువులను
తేలికగా, పొదుపుగా
యెత్తుటకు

ప్రపంచంలోని యే
ప్రాంతంతోనైనా
వెంటనే సంప్రదించుటకు

సుఖంగా వేగంగా

ప్రయాణం చేయుటకు





AMCO
అమ్‌కో
మీకు కలిసివచ్చే శక్తి నిస్తుంది

మీకేం కావాలో చెప్పండి - అదే మావద్ద ఉంది

అమ్‌కో పై ఆధారపడండి. కలిసివచ్చే శక్తిగల బ్యాటరీ.

అమ్‌కో బ్యాటరీస్ లిమిటెడ్, బెంగుళూరు.

AM-77-MAC(B) TEL

సేల్సు అండ్ సర్వీస్ : అమ్‌కో బ్యాటరీస్ లిమిటెడ్, 158, పంపుల్ రోడ్, మద్రాసు. ఫోన్ : 81221. గ్రామ్స్ : 'AMCOBAT'
* 232, అవినాశి రోడ్, కోయంబత్తూరు—18, ఫోన్ : 24860, గ్రామ్స్ 'AMCOBAT'
* XIII 320 & 322 ఇండస్ట్రియల్ రోడ్, త్రివేండ్రం-1 (కేరళ), ఫోన్ : 2595, గ్రామ్స్ 'AMCOBAT'

గంటల పంచాంగం

శ్రీ సిద్ధార్థనామ సం. భాద్రపద బ. పాడ్యమి 1969 సం. సెప్టెంబర్ 26 శుక్రవారం శుక్ర: బ.పాడ్యమి: రా.12.14, ఉత్తరాభాద్ర: మ. 2.50, వ్యాఘ్రం: రా 2 32 మొదలు 4.06 వరకు.

1969 సం. సెప్టెంబరు 27 శనివారం శని: విశాఖ: రా 11.10, శివ తి: మ. 2.15, వర్జ్యం లేదు

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు
కొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథము సుమ్మీ
(మహాభారతము)

శ్రీ సిద్ధార్థనామ సం. భాద్రపద బ. పాడ్యమి శుక్రవారం

రాయలసీమ అభివృద్ధి బోర్డు

—:o:—

రాయలసీమ అభివృద్ధి బోర్డునుగూర్చి త్వరలో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించి చాలా రోజులైంది. ఆ ప్రకటన చేసిన సందర్భంలో ఆ బోర్డులో రాయలసీమకు చెందిన శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులు అందులో సభ్యులుగా ఉంటారని గూడా వినిపించింది. తీరా ఇప్పుడు శాసనసభలో అందు విషయమై ప్రశ్న వచ్చి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన స్థితి ఏర్పడినప్పుడు ఇంకా ఆ బోర్డు విధులు, అధికారాలు, సభ్యత్వం విషయాలను గురించి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలూ తీసుకోలేదని, రాయలసీమ అభివృద్ధి బోర్డు నిర్మాణానికి మాత్రం ప్రభుత్వం ఆమోదించినట్లు ఉపముఖ్యమంత్రి, ప్రణాళికమంత్రి అయిన శ్రీ జె. వి. నరసింగరావుగారు తెలియజేశారు.

అభివృద్ధిబోర్డు అధికారాలు, విధులు, సభ్యత్వం విషయాన్ని గూర్చి నిజంచెప్పాలంటే ఇంతతాత్సారం, ఆలోచన అనవసరం అనే చెప్పాలి. ఎందుచేతనంటే, రాష్ట్రంలో ఒక ప్రాంతం అయిన తెలంగాణాకు ఒక ప్రాంతీయ సంఘం ఉంది. అటువంటి అధికారాలనే ఈ అభివృద్ధి బోర్డుకు గూడా ఇవ్వవచ్చు; ఇవ్వాలి కూడాను. లేకపోతే, ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతాన్ని, ఇంకో ప్రాంతాన్ని వివక్షణ చేసి చూస్తున్నట్లు అవుతుంది. అటువంటి స్థితి వలన రాష్ట్రంలో ఇప్పుడు ఏర్పడి ఉన్న విచిత్ర మనస్తత్వ పరిస్థితిలో, కొన్ని విపరిణామాలకు దారితీయవచ్చు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో తన కర్తవ్యాన్ని సుస్పష్టంగా నిర్వహించాలి అంటే, అప్పుడు రాయలసీమ అభివృద్ధి బోర్డును గూడా అక్కడ నామధేయం ఏమైనప్పటికీ - ప్రాంతీయ అధికారాలతో నిర్మాణం చేయవలసి ఉంటుంది.

అదే విధంగా సర్కారు ప్రాంతాలకు గూడా ఒక అభివృద్ధి బోర్డు అవసరమని వేరుగా చెప్పవలసిన పనిలేదు. అయితే ఇప్పటి శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలను వేరు చేసి, రెండు జిల్లాలకు ఒక అభివృద్ధి మండలి ఉంటే బాగుంటుందన్న దృష్టి కొందరిలో ఉన్నట్లు ఉంది. అటువంటి ఆలోచన సవ్యమైన ఆలోచనగా తోచకుండా కోస్తా జిల్లాల సమస్యలు ఉన్నాయంటే, అవి చాలాపరకు ఒకే విధంగా ఉంటాయి. ఈ కోస్తా జిల్లాలు ధనిక ప్రాంతాలన్న అభిప్రాయం గూడా ఒకటి ప్రచలితం అవుతున్నట్లు తోస్తున్నది. ఇది వస్తు స్థితికి విరుద్ధమైన అభిప్రాయం. కోస్తా జిల్లాలలో నీటి వసర్లు పుష్కలంగా ఉన్న కొన్ని తాలూకాలను మినహాయిస్తే, తక్కిన అంతా ప్రాంతం స్థితి రాయలసీమతో పాటు, తెలంగాణాలో అధిక ప్రాంతంతోపాటు వెనుకబడిన తనంతోనే ఊరుతూ ఉంది. ఇక నీటి వసర్లు ఉన్న కోస్తా ప్రాంతాలువున్నాయంటే, వాని సమస్యలు వానికి ఉన్నాయి. ఆ సమస్యలను గురించి వేరుగా వివరించవలసిన పనిలేదు. మిత్రా సంఘం నివేదిక అంతా ఆ ప్రాంతాల సమస్యలకు సంబంధించిందే. కనుక కోస్తా జిల్లాల ప్రత్యేక సమస్యలను గురించి, సామాన్య సమస్యలను గురించి పట్టించుకుమాచి, వానికి పరిష్కారాలు ఆలోచించాలన్నా, ఆ జిల్లాలకు గూడా ఒక అభివృద్ధి బోర్డు లేక మండలి అవసరం అన్నది స్పష్టమై గోచరిస్తూనే ఉంది.

పైగా రాష్ట్రంలో జనభావం ఇప్పుడు ఈ అభివృద్ధి మండలులు, వానికి ప్రాంతీయ సంఘాల అధికారాలు ఉండటం అన్న విషయాలకు ఉన్ముఖమై ఉన్నట్లు గూడా తోస్తుంది. రాష్ట్రంలో ఒకచోట ప్రాంతీయ సంఘం అంటూ ఉన్నప్పుడు, ఇంకోచోట అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయడానికి అంగీకరించినప్పుడు, ఇక మిగిలిన ప్రాంతాన్ని గురించి గూడా అటువంటి ఆలోచనే చేయకపోతే, అది అనంతర కాలంలో ఒక సమస్యగా తయారై కూర్చోవచ్చు. కాబట్టి వ్యవహార పద్ధతిరీత్యా ఆలోచించినా, రాష్ట్రం మూడు ప్రాంతాలకు మూడు ప్రాంతీయ సంఘాలు, లేక అభివృద్ధి మండలులు చేయక తప్పదన్నది కళ్ళకు కట్టినట్లు కనిపిస్తూ ఉంది. ఇటువంటి ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంసంకోచించవలసినంత రంగూడాకనిపించదు. ఆసంకోచించడం వ్యవహారపద్ధతికి వ్యతిరేకం.

ప్రాంతీయ పద్ధతి అలోచనలు కాక, రాష్ట్రం అంతకూ సంబంధించి, ఏకాకృతిగా ఆలోచించి, అభివృద్ధి పథకాలు వేసుకోవడం ఒక పద్ధతి. ఆ పద్ధతి కుదరనప్పుడు, ఈ రెండవ పద్ధతి కార్యకారి అయిన పద్ధతి అని వేరుగా చెప్పనవసరం లేదు. అందువల్లనే ఈ వ్యవహారంలో ప్రభుత్వం తాత్సారం ఎందుకు చేస్తున్నదో, చేయవలసివస్తున్నదో అర్థం కాని స్థితి ఏర్పడుతున్నది

ముస్లిం దేశాల సభ: భారత్ వెళ్ళి

(1 వ పేజీ తరువాయి)

టర్కీ, పాకిస్తాన్‌లు వ్యతిరేకతను తెలిపాయి. అధినాయకుల ఎవరు భారత్‌లోని ఆరుగురు ఎంపి ముస్లింలకుగాక, భారత ప్రభుత్వానికి ఆహ్వానం పంపారని పేర్కొంటూ సభను బహిష్కరించడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం తొలుత నిర్ణయించింది. భారతీయ ముస్లింలో పాకిస్తాన్ విమోచన సిద్ధాంతం వ్యాపించిన తరువాతనే ఏ దేశీయులుగా మాత్రమే పాల్గొనాలని కూడా పాకిస్తాన్ పరతు పెట్టింది.

భారత్‌లో హిందూ—ముస్లిం కొట్లాటలు జరుగుతూవుండటం ఇక్కడ భారత ప్రతినిధి వర్గం పరువు తాను కూర్చోజాలదని అధ్య

(మిగతా 7వ కాలంలో)

శాంతి, సహకారం అభివృద్ధికి కృషి

ప్రపంచ రాజ్యాలకు భారత విజ్ఞప్తి

గాంధీ శతజయంతి సందర్భంగా ప్రపంచ రాజ్యాలమధ్య శాంతి, సహకారాలు పెంపొందాలని భారతదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25. అక్టోబర్ 2 వ తేదీన గాంధీజీ శతజయంతి సందర్భంగా విజ్ఞప్తి చేయనున్నది.

భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభా వేదిక నుంచి ఈ విజ్ఞప్తి చేయగలరని భావిస్తున్నారు.

సర్వ ప్రతినిధి సభలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి శ్రీ సింగ్ నాయకత్వం వహిస్తారు. ఆ సమగ్ర రాత్రి బొంబాయి మీదుగా న్యూయార్క్‌కు బయల్దేరి వెళ్ళారు. అక్టోబరు రెండవ తేదీన శ్రీ సింగ్ సర్వ ప్రతినిధి సభలో ప్రసంగిస్తారు.

ఆధిక్యతలను మార్చుచేసి శాంతి సాధనకోసం చిత్తశుద్ధితో కృషి చేయవలసిందిగా అగ్ర రాజ్యాలను ఆయన అభ్యర్థించగలరని తెలిసింది.

పీడిత ఆసియా ఖండంలోని పరిస్థితిని ఆయన ప్రత్యేకంగా అగ్రరాజ్యాల దృష్టికి తీసుకెళ్లగలరని అనుకుంటున్నారు. ఈ ఖండంలో ఒక వివాద విషయంలో యుద్ధం, మరొక కొనసాగుతూనే ఉన్నాయి. వియత్నాంలో యుద్ధం, మధ్య ప్రాచ్యంలో యుద్ధం జరుగుతున్నాయి.

వాటికి కూడా అవకాశం వుండాలని శ్రీ పిట్టా అన్నారు. తీర్మానం నోటీసు సరిగానే వున్నదన్నారు.

తీర్మానం సరిగానే వున్నదని సభాపతి అన్నారు. అయితే యిప్పుడు దానిని చేపట్టడానికి వీలులేదన్నారు. సభ్యులు యిందులోనికి అనవసరంగా ఆవేశాలు, ఉద్రేకాలు పెంచుకోవడం సబబుకాదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

పాపాల భైరవుడుయిన ప్రభుత్వంపైన తీసుకొని రావలసిన అవిశ్వాస తీర్మానాన్ని దురదృష్టవశాత్తు సభాపతిపైన తీసుకొని రావడం జరిగిందని, తీర్మాన ప్రతిపాదకులు పునరాలోచనచేసి, దానిని "అటువైపు పల్లం చాలని అంటూ, అతివాద కమ్యూనిస్టు వాదుకుడు శ్రీ బి. నరసింహారెడ్డి, ముఖ్యమంత్రి వైపు చూపించారు. న(భ్యుల నవ్వులు)

ఒక ముఖ్య ఉద్దేశ్యంతో తాము నోటీసు యిచ్చినప్పుడు, దానికి దురుద్దేశ్యాలను ఆపాదించడం సబబుగాదని శ్రీ పురుషోత్తమరావు అనగా, దానితో సభాపతి ఏకీభవిస్తూ, దురుద్దేశ్యాలు ఆపాదించడం మంచిది కాదన్నారు.

ఇదంతా పత్రికల్లో ప్రచారం కోసం చేసిన ప్రయత్నమని శ్రీ జి. వెంకటరెడ్డి అన్నారు.

మాట్లాడడానికి యింకా కొందరు సభ్యులు లేనా, సభాపతి వారికి అవకాశం యివ్వకుండా సభాపరిశీలకాంశాలలోని మరొక అంశాన్ని చేపట్టారు.

సభాపతిపై అవిశ్వాస తీర్మానం

(వ పేజీ తరువాయి)

కారణమని శ్రీ కోటయ్య చెప్పారు.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ తీర్మానం ప్రతిపాదించడం కోసం కొంతమంది సభ్యులు కృషిచేస్తున్నారని వినగానే వారని తాము నిరుత్సాహపరిచామని. అలాంటి నోటీసు యిచ్చారంటే తమకు చాలా ఆశ్చర్యంగాను, విచారకరంగాను వున్నదని అన్నారు.

శ్రీ పి. నరసింగరావు మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం తాము 14 రోజుల నోటీసు ఇచ్చామని, సభాపతిపై అవిశ్వాస తీర్మానాన్ని సభ చేపట్టినప్పుడు ఆయన ఆ స్థానంలో వుండడం భావ్యం కాదని, ఆ స్థానంలో మరొకరువచ్చి కూర్చోవాలని అన్నారు.

దానిపై అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ఒకేమాటలేని ఈ అభిప్రాయాన్ని గర్జిస్తూ, అక్కర్లేదు, అక్కర్లేదు అని కేకలు వేశారు.

శ్రీ నరసింగరావు అభిప్రాయంపై ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ, అధ్యక్షా! అసలు విషయం బయటపడింది అని నవ్వుతూ అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై సభ యిప్పుడు చర్చజరపడంలేదు గనుక, తాము సభాపతి స్థానంలో వుండకూడదనే ప్రసక్తి లేదని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

అధ్యక్షస్థానంలో వున్నందువల్ల సభ్యులపైన తమ పలుకుబడిని, అధికారాన్ని ప్రయోగించగలమనే భయం సభ్యులకు అక్కర్లేదని, అవిశ్వాస తీర్మానానికి తాము బెదిరేవారము కామని ఆయన చెప్పారు.

శ్రీ పిట్టా లేచి, హిందీలో శ్రీ సి. వి. కె. రావును గురించి వ్యాఖ్యానాలు చేయగా, తమకు తెలుగని భాషలో తమను గురించి శ్రీ పిట్టా మాట్లాడడం చాలా అభ్యంతరకరమని ఆగ్రహావేశాలతో బిగ్గరగా శ్రీ సి. వి. కె. రావు అన్నారు. శ్రీ రావు వాదాన్ని యితర సభ్యులు కొందరు సమర్థించారు.

తమకు వ్యతిరేకంగా తీర్మానం ప్రతిపాదించదలచినవారలో ఒకరైన శ్రీ పిట్టా తమకు కూడా అర్థం కాకూడదని తమకు తెలియని భాషలో మాట్లాడుతున్నారని సభాపతి వ్యాఖ్యానించారు.

హిందీలో మాట్లాడడం శ్రీ పిట్టా కొనసాగించడం అనేకమంది సభ్యులు అడ్డుతగిలారు. ప్రజాస్వామ్యంలో అల్పసంఖ్యాకుల నాదానికి కూడా అవకాశం వుండాలని శ్రీ పిట్టా అన్నారు. తీర్మానం నోటీసు సరిగానే వున్నదన్నారు.

తీర్మానం సరిగానే వున్నదని సభాపతి అన్నారు. అయితే యిప్పుడు దానిని చేపట్టడానికి వీలులేదన్నారు. సభ్యులు యిందులోనికి అనవసరంగా ఆవేశాలు, ఉద్రేకాలు పెంచుకోవడం సబబుకాదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

పాపాల భైరవుడుయిన ప్రభుత్వంపైన తీసుకొని రావలసిన అవిశ్వాస తీర్మానాన్ని దురదృష్టవశాత్తు సభాపతిపైన తీసుకొని రావడం జరిగిందని, తీర్మాన ప్రతిపాదకులు పునరాలోచనచేసి, దానిని "అటువైపు పల్లం చాలని అంటూ, అతివాద కమ్యూనిస్టు వాదుకుడు శ్రీ బి. నరసింహారెడ్డి, ముఖ్యమంత్రి వైపు చూపించారు. న(భ్యుల నవ్వులు)

ఒక ముఖ్య ఉద్దేశ్యంతో తాము నోటీసు యిచ్చినప్పుడు, దానికి దురుద్దేశ్యాలను ఆపాదించడం సబబుగాదని శ్రీ పురుషోత్తమరావు అనగా, దానితో సభాపతి ఏకీభవిస్తూ, దురుద్దేశ్యాలు ఆపాదించడం మంచిది కాదన్నారు.

ఇదంతా పత్రికల్లో ప్రచారం కోసం చేసిన ప్రయత్నమని శ్రీ జి. వెంకటరెడ్డి అన్నారు.

మాట్లాడడానికి యింకా కొందరు సభ్యులు లేనా, సభాపతి వారికి అవకాశం యివ్వకుండా సభాపరిశీలకాంశాలలోని మరొక అంశాన్ని చేపట్టారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవినుండితొలగాలి

తెలంగాణా సమస్యపై చర్చ సందర్భంగా శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రభృతులసూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25: ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే సంపన్నుల చేతిలోకి పోతుందని పి.డి.ఎ. సభ్యుడు శ్రీ వి. ఎన్. గౌడ్ (నాగర్—కర్నూలు) నిన్న రాత్రి శాసనసభలో తెలంగాణా సమస్యపై జరిగిన చర్చలో పాల్గొంటూ హెచ్చరించారు.

నిజాం పాలనలో బాగపడిన వారి హస్తాలలోకి ప్రత్యేక తెలంగాణా పోగలదని ఆంధ్రులు కూడా ప్రత్యేక ఆంధ్ర కోరడం సమంజసం కాదని, ఈ దోరణి ప్రతిజిల్లాకు రాష్ట్ర ప్రతిపత్తికోరే స్థాయికి పోగలమని ఆయన విమర్శించారు. సామాన్య ప్రజానీకం స్థితి మెరుగుకావడంలేదని శ్రీ గౌడ్ వివరిస్తూ, నిజామాబాద్‌నగర్ జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు పెత్తనం చెలాయిస్తున్నారని చెప్పారు. ఆ సోదరులలో ఒకరు సంజీవరెడ్డికి, ఒకరు బ్రహ్మానందరెడ్డికి, ఒకరు సంజీవయ్యకు అనుయాయులని శ్రీ గౌడ్ చెప్పారు. వారిలో బారు యిప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శికాగా, మరొకరు పేర్పాలు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులని ఈ విషయం ప్రజలు గ్రహించాలని శ్రీ గౌడ్ కోరారు. ఈ నాయకత్వాలు ఈ మంత్రులు ఏమయినా తమకు తెక్కలేదని ఆంధ్రప్రదేశ్ సమగ్రత తమకు సంబంధించి శ్రీ గౌడ్ పేర్కొన్నారు. తెలుగు జాతి సమైక్యత కాపాడడానికి పరిశ్రమించాలని ఎదుర్కొనవలసివచ్చినా బాధపడవద్దని శ్రీ గౌడ్ ఆంధ్ర సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ఎన్. ఎస్. పి. సభ్యుడు శ్రీ కె. బుచ్చిరాయుడు ప్రసంగిస్తూ, అన్యాయాలు అక్రమాలు జరిగినంత మాత్రాన పేర్పాటు అవసరం లేదని వాటిని పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతి సమైక్యతను కాపాడడానికి ఆంధ్రులు ఎట్టి త్యాగాలకయినా సిద్ధం కావాలని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాపాటి మహానంద మాట్లాడుతూ, ఈ సమస్యల పరిష్కారం మహిళలకు విడిచిపెడితే బాగుంటుందని 20 జిల్లాలనుండి 20 మంది మహిళలతో మంత్రివర్గం ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ ఎం. ఆర్. పి. కె. రంగయ్య నాయుడు (కాం) రాష్ట్ర సమగ్రతను కాపాడాలని కోరారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు (కాం) మాట్లాడుతూ, ఆంధ్రులు తమ రాజధానిలో తల దాచుకు తిరగవలసి వచ్చినందుకు బాధ్యత ప్రభుత్వానిదేనని, ఆరోపించారు. సమస్య పరిష్కారానికి కాలహరణం ఎందుకు చేస్తున్నదని ఆయన ప్రశ్నించారు. ఏడాది లేదా రెండేళ్ల తరువాత మళ్లీయిటువంటి ఉద్యమం రాదని ఎవరు హామీ యిస్తారని ఆయన అడిగారు. ఆలస్యం జరిగితే విడిపోయే ప్రమాదముందని, రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకు ఆధారు సాధనంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పదవినుండి వైదొలగాలని శ్రీ సుబ్బారాయుడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. రంజన్‌రెడ్డి (ఇం). తెలంగాణాకు జరిగిన లోపాలను తొలగించాలని సమైక్య, తను కాపాడాలని కోరారు. ప్రజలలో అసంతృప్తిని రాజకీయ పార్టీలు స్వార్థానికి ఉపయోగించుకొన్నాయని ఆయన విమర్శించారు.

శ్రీ లక్ష్మీపతిరావు (కాం) మాట్లాడుతూ, ప్రజలలో మానసిక సంతృప్తి కలిగించడానికి కొంతకాలంపాటు రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టి సమస్య పరిష్కరించాలని అన్నారు.

శ్రీ జి.శివయ్య (మి.గ.) రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవినుండి వైదొలగాలి అని అన్నారు.

నక్సలైట్ ఖైదీలు

(1 వ పేజీ తరువాయి)

వ్యాయస్థానం ఉత్తరువులకు తలగి అవి కారణాలను చూపించి వారని నిర్బంధంలోకి తీసుకొనడం జరిగినని ఫలాంగ కేసులు వస్తున్నాయని శ్రీ లక్ష్మణ్ అడిగారు.

వాటికి ఇప్పుడు తుదిమీద సమాధానం చెప్పని ముఖ్యమంత్రి అన్నారు.

కొందరు డిటెన్యూలు ప్రభుత్వ వ్యవస్థలో పెట్టబడ్డ రిటర్నిస్టులలో ముఖ్యమంత్రి వ్యక్తిగత దురుద్దేశంలో తమను నిర్బంధంలోకి తీసుకొనడానికి ఉత్తరువులు జారీచేశారని సమర్థించారని, దానికి ముఖ్యమంత్రి జవాబు, ఖచ్చితంగా, అందుకు కారణం చూపుతుని శ్రీ లక్ష్మణ్ అడిగారు.

కొందరు డిటెన్యూలు తమకు ఆ నిందను ఆపాదించారని విన్నామని, అయితే దానికి తాను బాధ్యత వహించలేదని ఏమిటిలేని న్యాయవేత్తలు కేసులో యిచ్చారని ముఖ్యమంత్రి చెప్పారు.

తమను నిర్బంధంలోకి తీసుకొనకపోవడం ముఖ్యమంత్రి కేంద్ర నాయకులలో ఆ విషయాన్ని సంప్రతించి వారి ఆమోదంతోనే ఆయన చేస్తున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయని తాము ఈ విషయాన్ని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ దృష్టికి తేగా, ప్రధాన న్యాయస్థానంలో కొట్టివెయ్యబడకుండా నిలవడానికి కారణాలు వున్నప్పుడే నిర్బంధంలోకి తీసుకొనమని ముఖ్యమంత్రి తాము చెప్పినట్లు, తనకు వారు తెలియజేశారని శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిస్థితి వివరిస్తారా అని అడిగారు.

రాష్ట్రంలో ఎవరిని నిర్బంధంలోకి తీసుకోవడానికైనా తాము ఎవరిని సంప్రతించవలసిన అవసరంలేదని శ్రీ మొరార్జీ అట్లాంటి పిచ్చి అభిప్రాయాలు వెలిబుచ్చారని తాము నమ్మడం లేదని ఈ విషయంలోకి అనవసరంగా పెద్దలపేర్లు గుండజడం మంచిది కాదని ముఖ్యమంత్రి అన్నారు.

ఎవరిపేరునో అనవసరంగా తేవాలని తమ ఉద్దేశం కాదని, శ్రీ మొరార్జీ ఎప్పుడైనా సత్యంతప్ప మరొకటి చెప్పరన్న పేరు, నమ్మకం దేశంలో అంతటా వున్నదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గమనించాలని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. వి. కె. రావు, మామూలుగా నిర్బంధంలోకి తీసుకున్న వారికి రాష్ట్రప్రభుత్వం రోజుకు మూడు రూపాయల భత్యం ఇస్తుండగా, తెలంగాణా డిటెన్యూలకు 15 రూపాయల వరకు ఎందుకు ఇచ్చారని ఈ పక్షపాతధోరణికి రాజకీయ కారణాలు వున్నవా అని అడిగారు.

సభాధ్యక్ష స్థానంలో వున్న సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, డిటెన్యూలకు దినభత్యం ఎంత ఇచ్చారన్నది ప్రశ్నకాదని వారి బరువు పెరిగిందో లేక తగ్గిందో చూడాలని అన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్: నా బరువు ఆరు పౌనులు తగ్గిందండి.

కాంగ్రెసుపార్టీవారిని నిర్బంధంలో పెట్టినప్పుడు ఒక దృష్టితోను, నక్సలైట్లపుగాని మరొక ప్రతిపక్ష పార్టీవారినిగాని నిర్బంధంలోకి తీసుకున్నప్పుడు మరొక దృష్టితోను ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని శ్రీ వి. నరసింహారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి: కొందరికి కొత్త, ఇతరులు అలవాటు పడినవారు. (సభలో నవ్వులు.)

అనేకమంది అమాయక వ్యక్తులను నక్సలైట్లు అన్న నెపంతో నిర్బంధంలోకి తీసుకొని కొన్ని సందర్భాలలో అబద్ధమైన దాడులు సృష్టించి చంపివేస్తున్నారని, ప్రభుత్వం దీనిని అరికట్టాలని పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు కోరారు.

హింసాత్మకతిరోధ్యమంలో అరెస్టు కాబడిన విద్యార్థులను విడుదలచేయాలని శ్రీ డి. వెంకటేశం, శ్రీ డి. శివయ్య చేసిన సూచనలను ముఖ్యమంత్రి వ్యతిరేకించారు. దవర్ణన్య చర్యలలో పాల్గొన్న ఏ వ్యక్తిని ప్రభుత్వం విడిచిపెట్టదని అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారంలో జాప్యం

ప్రజలలో అసమంజసం: ప్రజాపార్టీ హెచ్చరిక

విజయవాడ, సెప్టెంబరు 25: కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ తెలంగాణా సమస్య పరిష్కారం చేయకుండాను విచారం ప్రకటించ్చా, ఇలా ఆలస్యం జరగడమన్నది ఎంతో ఆందోళనకు దారితీయగలదని ఆ సమస్యకు నిదానంగా ఆలోచించి లేదా ఆ సమస్యకు పరిష్కారం చేయకుండాను ఇప్పుడు సమావేశమైన ప్రజాపార్టీ కార్యవర్గం తీర్మానించింది.

14 పెద్ద బ్యాంకులను జాతీయం చేసందుకు సమర్థం చెబుతున్నప్పుడు ఇందు మూలంగా పేదలకు రావున్న నిధులను సంఘ సంక్షేమానికి సంఘంలో బలహీనవర్గాల అభివృద్ధికి వినియోగించగలరని తమ సమ్మకాన్ని ఆశాభావాన్ని ప్రకటించారు.

ధన్ని పాలించేందుకు గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణానికి, మురికివాడల నిర్మూలనానికి, గ్రామాలలో రక్షణ మంచినీటి సరఫరాకు, సమాజ వ్యవసాయ సర్టిఫికేట్ పాస్టిక్కేలకు, సమాజ సభ్యతతో నిర్వహించే చిన్నతరహా పరిశ్రమలకు పెద్ద మొత్తాలు కేటాయించాలని, సెక్యూరిటీ పద్ధతి మీద ప్రస్తుతం అమ్ముకుంటున్న విధానానికి స్వస్తి చెప్పాలని తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమలుపరిస్తున్న విదేశీ విధానం ఒకవర్గంవైపు కొంత మొగ్గగా వుంటున్నదనే అభిప్రాయం ప్రకటించి, అది ఇంతవరకు ఆమోదింపబడిన అలీన విధానానికి వ్యతిరేకమని అందువల్ల దేశ క్షేమమే పరమావధిగా ఎంచి ప్రధాన మంత్రి అలీన విధానానికి ఏ మాత్రం దూరం కాకూడదని హెచ్చరిస్తూ మరో తీర్మానం చేశారు.

ఇప్పటికే భారత దేశపు ఋణం ఎక్కువ బరువుభారంగా వుందని అందువల్ల, దేశపు నిధులు సెక్యూరిటీ మీద గ్యారంటీ యిచ్చి ఋణాలు చేసేందుకు ఒకపరిమితి పెట్టేట్టు శాసనం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సముద్రాల మీద స్వేచ్ఛ వుండాలి అనే సిద్ధాంతాన్ని అంగీకరిస్తూ, అరేబియా సముద్రం, బంగాళాఖాతం, హిందూమహా సముద్రంలో ముఖ్యంగా అండమాన్, నికోబార్ దీవులలో రక్షణలకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

(2 వ కాలం తరువాయి

కుట్టడు యాహ్యాఖాన్ అన్నారు.

పాకిస్తాను విదేశాంగ మంత్రి శ్రీ షఫ్రుద్దీన్ అలీ అహ్మద్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం నిన్న ఉదయమే ఇక్కడకు చేరుకొన్నది.

అంతకుముందు సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి ఇక్కడి రాయబారి శ్రీ గురుబచన్ సింగ్ నాయకత్వం వహించారు.

శ్రీ సింగ్ సమావేశ భవనం దగ్గరకు రాగానే అక్కడి అధికారులు ఆయనను, భారత ప్రతినిధివర్గం సభ్యులను ఆటపాటించడం విశేషములకు కన్పించింది. కొంత సేపటికి ఆయనను లోనికి పోనిచ్చారు. శ్రీ సింగ్ తన స్థానంలో కూర్చున్న పిదప ఆయన మనస్సులోనే మలుచుకు అభ్యంతరాలు చెప్పారు.

భారతను సమావేశానికి ఆహ్వానించాలనే ప్రతిపాదనకు మొదట సౌదీ అరేబియా రాజ ఫైసల్ చేశారు. భారతీయ ముస్లిం ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించాలని రాజ ప్రతిపాదించినట్లు పాక్ ప్రతినిధివర్గం పేర్కొన్నది. హుసేన్‌రాజు, ఫైసల్‌రాజు నిన్న పరిస్థితిని గురించి చర్చించడానికి పలుసార్లు స్వయంగా అధ్యక్షుడు యాహ్యాఖాన్ దగ్గరకు వెళ్లారు.

అయితే ప్రభుత్వ స్థాయిలో అధికార ప్రతినిధి వర్గాన్ని పంపవలసిందిగా భారతను కోరాలని సమావేశ నిర్వాహకులు సమావేశ అధికార ప్రతినిధి అహ్మద్ లరాక్ ఒక పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

లేఖలు

దాహ్యా రైతులపై పెనాల్టీలు సంగీత పోటీలు

1969 జనవరి, ఫిబ్రవరి నెలలో దాహ్యా పంటలు రైతులు వివిధగా వేసి, ఎరువులకు గాను, సస్యరక్షణ పిందులపై వివిధగా వ్యయపర్చి, రోజు రోజు చంటిబిడ్డలవలె జాగ్రత్తగా పెంచుకొని మే 16న పచ్చిన తులఫానుకు బలిచేయాల్సి వచ్చింది. కోసిన పనలు నామరూపాలు లేకుండా కొట్టుకు పోయాయి. కోయని పైర్లు నీటమునిగి మురిగిపోయాయి. కుప్పలు వేసినవి మొలకెత్తి రైతు లబ్ధిరకాలు పూర్తిగా దెబ్బతినవలసిన అగత్యం కల్గింది. ఈ విషయం సామాన్య రైతుబిడ్డ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం వరకు తెలిసినదే రైతులకు ఋణ సౌకర్యం, అనేక విధాల సహాయం చేసిన ప్రభుత్వం నేడు అనుమతిలేని దాహ్యా రైతులపై పదితెట్లు శిస్తు వసూలు చేస్తుందనే వార్త రైతుకు గొడ్డలి పెట్టు వంటిది ఈ విషయం స్థానిక గ్రామాధికారుల ద్వారా తెలియ వచ్చింది.

దేపాడు ప్రాజెక్టు వారలే క్రింద కొన్ని పొలాలకు మాత్రమే దాహ్యా అనుమతియిచ్చారు. ఊడ్చిన పొలాల్ప్రక్కచేలు తడిసి నాశనమవుతాయి. అందుచేత పరికొందరు దాహ్యావూర్చారు. ఏదినిజమైనా అతిజాగ్రత్తగా పెంచుకొని నష్టపడిన రైతులకు రు 100ల వంతున అప్పులు కూడా లాచ్చి పదితెట్టు, శిస్తు వసూలు చేయుట రైతులు పూర్తిగా అన్యాయంచేసి, ఆర్థికంగా నష్టపరిచి పెట్టగలదు. నాన శిస్తు పెనాల్టీలు తీసివేసి, శిస్తు రెమిషన్ లిచ్చినట్లయితే ప్రభుత్వానికి కొలుచుకున్నారు.

కొండా వెంకటరెడ్డి,
(గ్రామకరణాలసంఘం, దేపాడు.)

రిటైర్ అయిన ఉపాధ్యాయులు

అయ్యా!

ఉద్యోగమునుండి రిటైరయిన ఉపాధ్యాయులు మరి కొందరు వృత్తిలో ఉండలేక ఉద్యోగపోతి లేక నిరాశాస్పదులయి వున్నారు. కనుక ప

నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

షాకార్ భవన్, పతేమైదాన్‌రోడ్, పి. బి. నం. 1. కైంతాబాద్, హైదరాబాద్

(ఆంధ్రప్రదేశ్) టెలిఫోన్ : 33-85 (3 లైన్లు)

క్రిష్టల్ సుగర్, పిపా బ్రాండ్ మిఠాయిలు, ఎస్. ఎస్. ఎస్ బ్రాండ్ పళుపుల దాణా, మొలాసెస్ మొలాసెస్ తయారు చేస్తున్న పైకంపెనీవారు ద్రాక్ష తోటలకు, కూరగాయలతోటలకు, చెరకు, వరి పైర్లకు, పూల తోటలకు నైట్రోజన్ పాళ్లు సమృద్ధిగాగల అమ్మోనియా ఎరువులు తయారుచేసి సరసమైన ధరలకు అమ్మకమునకు విడుదల చేసినారు. తర్వాత నిరుత్సాహమొందకుండా ఇప్పుడే మీ ఆర్డర్లను పంపండి. ఇతర వివరములకు ఈక్రింది పంతకపుదారుని అన్ని రోజులలో ఆఫీసు పనివేళలలో సంప్రదించండి.

(సం) ఎస్. సికిందర్ జాన్

కమర్షియల్ మేనేజర్, ఏజన్సీ డివిజన్,

(నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, పతేమైదాన్‌రోడ్, హైదరాబాద్) అం. ప్ర.

భారత ప్రభుత్వము

నోటిఫికేషన్

ఇండియన్ రైల్వేలచే తీసికొనిపోబడు సరకులకు మరియు పార్సిళ్ళకు కలిగినష్టము, తరుగు, వగైరాల యొక్క కాంపెన్‌సేషన్ క్లెయిములు విషయమై భారతప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు) ఒక వ్యక్తిగల ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించియున్నారు. ఈ కమిటీ విచారించు విషయము:

(1) నష్టము మరియు తరుగు తగ్గించుటకై తీసికొనవలసిన చర్యలు

(2) క్లెయిము కేసు లన్నింటిని ఎప్పటికప్పుడే సామర్థ్యములో పరిష్కారము చేయుట

(3) క్లెయిము కేసులను వ్యాయస్థానములందు వాదించుటకై తగిన విధానములను తెలియజేయుట.

2. ఈ కమిటీయొక్క యోగ్యత సభ్యుడు శ్రీ ఆర్. బి. లాల్, రిటైర్డు, అడిషనల్ మెంబరు, రైల్వే బోర్డు. ఈ కమిటీ ఆఫీసు న్యూఢిల్లీ యందలి రైల్వే భవనమునందు నెలకొల్పబడును.

3. పై విషయములను గూర్చి ఏ రైల్వే ఉద్యోగిగాని లేక రైల్వేలను ఉపయోగించు యెవరుగాని, ఈక్రింది పంతకపుదారునకు తమకు సలహాలేమైన ఉన్న యెడల, తేదీ 31 అక్టోబరు 1969 లోగా అందజేయగోరడమైనది. సలహాలన్నియు ఆదరపూర్వకముగా అందుకొనబడి కమిటీచే మిక్కిలి జాగ్రత్తగా పరిశీలింపబడును. కాపీ ఈ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

రైల్వే బోర్డు, రైల్వే భవన్, న్యూఢిల్లీ—1 } ఎం. ఎస్. భండారి, సెక్రటరీ, రైల్వే క్లెయిమ్స్ కమిటీ.

వేలము అమ్మకములు

1969 అక్టోబరు నెల కార్యక్రమములు

ఈ క్రింద తెలుపబడిన స్టోర్సు బహిరంగ వేలంలో విక్రయింపబడును.

(1) తేది మరియు వేళ : 6-10-69 న॥ 10-00 గంటలకు.
వేలం వేయు స్థలం : 2 & 3, బస్ డిపో, సెంట్రల్ వెహికల్ డిపో, ఆనది
స్టోర్సు : మోటార్ సైకిల్స్ సోలో 350 CC
రాయల్ ఎన్‌ఫీల్డ్ 12 నెంబర్లు
ట్రక్కు 15 cwt 4×2
చెవర్లెట్ & ఫోర్డ్ 2 ,,
4×4 చెవర్లెట్ & డాడ్జ్ నీరు గాంతులు ఫోర్డ్ 6 ,,
అంబులెన్స్ 4 ఎస్థర్ 4×4 చెవర్లెట్ 5 ,,
లారీలు 3 టన్నులు 4×2 డాడ్జ్ మరియు జెడ్‌ఫోర్డ్ 10 ,,
-డిటో- 4×4 ఫోర్డ్ & ఎస్/బేకర్ 2 ,,
లారీ 5 టన్నులు 4×4 ఎఫ్‌డబ్ల్యుడి నూకో 1 ,,
క్రేన్ మొబైల్ ఏర్డ్ 10 టన్నుల అక్షస్ 1 ,,
మొత్తం 39 నెం॥

(2) తేది మరియు వేళ : తేది 6-10-69 మ॥ 12 గంటలు
వేలము వేయు స్థలం : 23 బ్రిడ్ ఎర్‌ఫోర్స్ స్టేషన్, ఆనది.
స్టోర్సు : ఎర్‌క్రాఫ్ విడిభాగములు—బాయింట్, స్టడ్, కాలర్లు, రిర్‌హెడ్ అప్పే, 2 టన్నుల మెకానికల్ లిఫ్టింగ్‌జాక్, బ్రాకెట్ వగైరా—973 అయిటములు (సుమారు)

(3) తేది మరియు వేళ : 8-10-69 న॥ 10-00 గంటలకు.
వేలం వేయు స్థలము : గారిజస్ ఇంజనీరు వారి ఆఫీసు, ఫోర్టు సెంట్‌జార్జి, మద్రాసు—9.
స్టోర్సు : లారీ 3 టన్నులు 4×2 బి/ఫోర్డ్ ఓఎల్‌బిసి—1
అనేక పైజల టైర్లు — 47
అనేక పైజల ట్యూబులు — 23
అనేక పైజల బ్యాటరీలు — 29

(4) తేది మరియు వేళ : 15-10-69 న॥ 10-30 గంటలకు.
వేలం వేయు స్థలము : నేవల్ స్టోర్సు సెల్, సూలూరు.
స్టోర్సు : సీలాండ్ స్పేర్సు, 139 అయిటములు (సుమారు)

(5) తేది మరియు వేళ : పై వేలము పాటలు పూర్తికాగానే
వేలం వేయు స్థలం : నెం 5, జేక్ రోడు డిపో, ఏ. ఎఫ్. స్టేషన్, సూలూరు.
స్టోర్సు : ప్రాపెల్లర్ లిజర్వేటర్ A/c 16 నెంబర్లు

(6) తేది మరియు వేళ : —do— పా॥ 3 గంటలకు
వేలము వేయు స్థలం : రీజనల్ బొటానిక్ ఆఫీసు, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ సర్కిల్, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.
స్టోర్సు : విల్లిస్ జీప్ యూనివర్సల్ మోడల్ CJ3B కాన్వాస్ కవుతో — 1.

(7) తేది మరియు వేళ : 16-10-69 న॥ 12-00 గంటలకు.
వేలము వేయు స్థలం : ది కార్‌డైట్ ఫ్యాక్టరీ, అరువాంకాడు.
స్టోర్సు : హ్యాం స్పైపు బంప్స్ డిస్క్ కాలర్లు, కేటలిస్ట్, కాంక్రీట్ మిక్చర్, ఇన్‌సెక్టిసైడ్ కిరోస్టరా వగైరా — 159 అయిటములు (సుమారు)

(8) తేది మరియు వేళ : 17-10-69 న॥ 10-30 గంటలకు.
వేలం వేయు స్థలం : 26, ఇడి.ఎస్.ఎఫ్.హౌస్.ఎ.ఎల్., బెంగుళూరు-17.
స్టోర్సు : బాటరీలు 4352. 70 కేజీలు.

(9) తేది మరియు వేళ : తేది 17-10-1969 న॥ 2 గంటలకు.
వేలం వేయు స్థలం : డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆఫీసు, టెరిటోరియల్, బెంగుళూరు-9.
స్టోర్సు : విల్లిస్ జీప్ CJ3B 2961 మోడల్ — 1 నెం.
విల్లిస్ పికప్ వ్యాన్ స్టేషన్ వాగన్ సెలూన్ మోడల్ 1961 — 1 నెం.

పైన తెలిపిన నెం. 1 మరియు 2 వేలములకు సంబంధించిన కేటలాగులు మరియు అమ్మకపు షరతులను, వేలం పాటదారులైన మెసర్స్ ముఖర్జీ & కంపెనీ, అక్షవర్స్ నెం. 5, తంబు శెట్టి వీధి, మద్రాసు—1 వారి నుండియు, మిగిలిన పరుగున వెంబర్ల వివరములు వేలం పాటదారులైన మెసర్స్ చంద్రమణి & కంపెనీ, అక్షవర్స్ 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారి నుండియు పొందవచ్చును.

స్టేక్ హోల్డింగ్ ఆఫీసరుతో ముందుగా నిర్ణయం చేసికొని, వేలము తేదీకి రెండు దినములకు ముందుగా స్టోర్సును అవి వున్న స్థలమునందే పరిశీలించవచ్చును.

డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్,

"శాస్త్రి భవన్"

35, హాడోస్ రోడ్,

నుంగంబాక్కం, మద్రాసు—6.

davp 69/264

రైతులకు ఎరువుల పంపిణీ పద్ధతి

వ్యవసాయశాఖ, లేదా మార్కెటింగ్ సంఘాల ద్వారా అమలు: అసెంబ్లీలో మంత్రి కాకాని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 25:

రాష్ట్రంలో ప్రభుత్వ కోటానుంచి కేటాయించే ఎరువులను వ్యవసాయ మార్కెటింగు సంఘాలద్వారాను, అసమర్థమంగా పనిచేయనివోట్ల వ్యవసాయ శాఖద్వారాను రైతులకు పంపిణీచేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపినారు.

శ్రీ సి. వి. కె. రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, మార్కెటింగు సంఘాలవద్ద కదిగిన ఒక సంవత్సరంనుండి అమ్మకం కాకుండా రెండు లక్షల టన్నుల ఎరువులు వుండిపోయాయని, అట్లాగే వ్యవసాయశాఖవద్ద కొంత ఎరువులు నిలువవున్నాయని, అందువల్ల ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ప్రభుత్వకోటాలోని ఎరువులను అమ్మించే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం స్వస్తి చెప్పనదని శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు.

పంద్రి కర్మాగార ఎరువులు గత సంవత్సరంలో రాజమండ్రిలోని ముగ్గురు వ్యక్తులకు శ్రీ ఆర్. కె. రావ్ అనే మరొక్కవ్యక్తికి ఒక్కొక్కరికి అందుచేత టన్నుల చొప్పున ప్రభుత్వం కేటాయించినదని మరి అదే విధంగా ఆ మ్మబడినాయన్నది నేరే నిషయమని మంత్రి అన్నారు.

ప్రైవేట్ వ్యక్తులకు ఎరువులను కేటాయించే విధానం ఏ దైనా ప్రభుత్వానికి వున్నదా, వున్న పక్షంలో దాని ప్రకారమే ఈ నలుగురు వ్యక్తులకు కేటాయింపులు జరిగినవా అని శ్రీ పురుషోత్తమరావు ప్రశ్నించారు.

ప్రభుత్వ విధానాన్ని అనుసరించే కేటాయింపులు జరిగాయని మంత్రి అన్నారు.

ఆ విధానాన్ని సభకు తెలియ చెయ్యమని సభ్యుడు పదేపదే పట్టుపట్టగా మంత్రి తమ వద్దనుంచి పత్రాలను వరుసగా చదవడం మొదలు పెట్టారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈదశలో జోక్యం చేసుకుంటూ తమవద్ద మొత్తం సమాచారాన్ని మంత్రి చదివారని, అందులో సభ్యుని ప్రశ్నకు సమాధానం ఎక్కడ వుందో సభ్యుడు వెతుక్కోవాలని అన్నారు.

మార్కెటింగ్ సంఘాలద్వారా ఎరువులను పంపిణీ చెయ్యడం వలన రైతులకు ఎరువుల సరఫరాలో తగిన మొత్తంలో లభ్యం కావని శ్రీ మాలే వెంకటనారాయణ, శ్రీ జి. తిమ్మారెడ్డి తదితరులు అన్నారు.

రాష్ట్రంలో ఎరువుల ఎక్కడ కావాలంటే అక్కడ దొరికేందుకు కావలసిన ఏర్పాట్లను అన్నింటిని ప్రభుత్వం చేసిందని ఈ విషయంలో అందకలగ వెంచవలసిన అవసరంలేదని శ్రీ కాకాని వెంకటరత్నం చెప్పారు.

దేశంలో ఆహార ధాన్యాలు ముఖ్యంగా బియ్యం కొరత వున్నంతకాలం బియ్యాన్ని మిగులు ప్రాంతాల నుండి సేకరించి నిలువ చేసి అవసరమైన సమయంలో మార్కెట్‌లోకి విడుదల చేయాల్సి వుంటుందని ఇందుకు భారత ఆహార సంస్థ తప్ప మరొక వ్యవస్థ లేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ ఎన్. రాఘవరెడ్డి అడిగిన ప్రశ్నకు జోక్యం చేసుకొని అన్నారు.

ఖమ్మంలో హరిజన బాలునిపై అత్యాచారం

మంత్రి వెంగళరావు వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 25: దొంగ అని పేర్కొనిఒక హరిజన బాలుని నజీవదహనయత్నం ఖమ్మం పట్టణంలో కొంతమంది హోటలు పనివారు చేశారని ఫలితంగా ఆ బాలుని చేయి చేదించవలసివచ్చిందని ఆంతరంగిక వ్యవహారాల శాఖమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో పేర్కొన్నారు.

ఈ సందర్భంలో అయిదుగురు హోటలు పనివారిని అరెస్టు చేశారని ఒక సవివరణ తీర్మానంపై ప్రకటన చేస్తూ మంత్రి పేర్కొన్నారు. హోటలు యజమానికి కూడా ప్రమేయం ఉన్నదా అనే అంశం తెలుసుకోవడం కోసం పరిశీలన జరుపుతున్నారు. పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టర్‌పు బదిలీ చేయడం జరిగింది.

కొట్టు దొంగతనానికి యత్నించిన ఆ బాలుని మార్చి 30వ తారీఖు హోటలుపనివారు పట్టుకున్నారని మంత్రి చెప్పారు. అతనిని ఒక గదిలో ఉంచారు. అతని దోవతితో అతని చేతులు కట్టివేశారు. హోటలు పనివారు అతని దోవతికి నిప్పు పెట్టారు. ఆబాలుడు కేకలు పెట్టగా పనివారు, యితరులు అతనిని విడిపించారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు, పి. పి. బి. నేరు విధంగా యీ సంఘటనను పేర్కొన్నారు.

జేబు కొట్టివేసిన కారణంగా తన్నడానికి ఆ బాలుడుచుట్టెత్తించకపోయినాడని పేర్కొన్నారు. అతనిని హోటలు మేనేజరు ఒక గదిలో పెట్టారు. అతడు పారిపోవడానికి యత్నించగా అతని గుడ్డలతోనే అతనిని కట్టి వేసి నిప్పు పుట్టించారు. అతనిని ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. శ్రీ రాజేశ్వరరావు ఒక పోలీసు కూడా చూచారు. ఒక చేయి నరికివేయబడింది. ఒక దానిమీద మంటల నాయాలు ఉన్నాయి.

స్థానాపతి రుక్మిణమ్మకు అకాడెమీ సత్కారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25: పిఠాపురం ప్రముఖ మహిళా కవయిత్రులు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సన్మానించే పథకం క్రింద 1969—70 కి గాను విశిష్ట పురస్కారానికి ఎంపికైన శ్రీమతి స్థానాపతిరుక్మిణమ్మను సన్మానించాలని నిర్ణయించినట్లు అకాడెమీ కార్యదర్శి శ్రీ వేదులపల్లి రామాంజనేయులు ప్రకటించారు.

ఆమెకు 1116 రూపాయల నగదు, మెడి పథకం యివ్వబడతాయి.

రాజమండ్రి, సెప్టెంబరు 25 : రాజమండ్రి డివిజన్ ఆంధ్రప్రదేశ్ హైవేస్ సంఘం నిన్నటినుంచి తమ కోర్కెల సాధనకు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వేతనాల పునర్వ్యవస్థీకరణ, మొదలయినవి కావాలని కోరుతున్నారు.

హైదరాబాద్‌లో ట్రాక్టర్ల కర్మాగారం

ప్రైవేటురంగంలో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 25: కేంద్ర పెట్రోలియం సంస్థల సహకారంతో ప్రభుత్వరంగంలో హైదరాబాద్‌లో ట్రాక్టర్ల కర్మాగారం ఏర్పాటు చేయబడుతున్నది.

15, 25, 35, 45 హార్స్‌పవర్ గల ట్రాక్టర్లను ఉత్పత్తి చేసే ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చినట్లు తెలుస్తున్నది.

సంస్థ డైరెక్టర్ జి. ఆర్. కమలే నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, ఈ సంస్థ ప్రారంభ పెట్టుబడి 5 కోట్ల రూపాయలు వుండగలదని తెలియజేశారు.

సత్యమ్ జర్మనీ సహకారంతో భారతలో స్థాపించబడే మొదటి ట్రాక్టర్లు, డీజిల్ ఇంజన్ల ఉత్పత్తి సంస్థ యిదే కాగలదు.

రాబోవు రెండున్నర సంవత్సరాలలో ఈ సంస్థ ఉత్పత్తి ప్రారంభమగుతుంది. సరిగా ఈ సంస్థ 10 వేల ట్రాక్టర్లు, డీజిల్ ఇంజన్లు ఉత్పత్తి చేయగలదని భావించబడుతున్నది.

మంత్రి శ్రీ రామస్వామి

హైదరాబాద్, సెప్టెంబరు 25: సంచార యతిరాజ్యమంత్రి శ్రీ తోటరామస్వామి అక్టోబరు 1 న విజయవాడ వెళ్తారు. పరుగునాడు కృష్ణా జిల్లాలో పర్యటించి, 3 న లేదీ ఉదయానికి రాజధానికి తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ సిద్దారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 25: ఇరిగేషన్ మంత్రి శ్రీ శిలం సిద్దారెడ్డి 27వ తేదీన నాగార్జునసాగర్‌కు వెళ్ళి 28 వ తేదీకి తిరిగి రాజధానికి వస్తారు.

అసియా భద్రత : అమెరికా సహకారంతో జపాన్‌చే ప్రముఖ పాత్ర నిర్వహణ

—ప్రధాని సాతో ప్రకటన

టోక్యో, జపాన్, సెప్టెంబర్ 25 : ఆసియా భద్రత విషయంలో జపాన్ భవిష్యత్తులో ప్రముఖపాత్రను అమెరికా పర్యవేక్షణలో నిర్వహించగలదని జపాన్ ప్రధాని శ్రీ ఇసాకుసాటో నేడిక్కడ అన్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసినప్పటినుంచి అమెరికా ఆధీనంలో ఉన్న ఒకినావాద్వీపాన్ని జపాన్‌కు అప్పగించినప్పటినుంచి సహజంగా జపాన్ ఈ కొత్త బాధ్యతను నిర్వర్తించగలదని ఆయన చెప్పారు.

జాతీయ పరిపాలనపై ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ సాటో ప్రసంగిస్తూ పారిశ్రామిక దేశంగా జపాన్‌కు పర్యవసాన దేశాల అభివృద్ధికి తోడ్పడే బాధ్యత ఉన్నదన్నారు. భవిష్యత్తులో ఆసియా భద్రత విషయంలో జపాన్ ప్రముఖపాత్రను నిర్వహిస్తుందని అమెరికా సహకరిస్తుందని ఆయన ప్రకటించారు.

ఒకినావా దీవి బదలాయింపు తేదీని నిర్ణయించడం కోసం శ్రీ సాటో ఇక రెండు నెలలో అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌ను కలుసుకొంటారనగా ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

ఆసియా విషయంలో ఫలానా దోరణిని అవలంబించాలంటూ అమెరికా గత రెండు మూడు సంవత్సరాలుగా జపాన్‌ను ప్రోత్సహిస్తోంది. ఇప్పుడు ప్రధాని సాటో, విదేశాంగమంత్రి అయిచీసేన ప్రకటనలు ఈ విధమైన దోరణిని అవలంబించడానికి దారి తీసేవిగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇస్లామ్ శిఖరాగ్ర సభకు భారత హాజరు

గ్లానితో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : రాబత్‌లో జరుగనున్న ఇస్లామ్ శిఖరాగ్ర సభలో భారత్ అధికార హోదాలో పాల్గొనడం విచారకరమని, దురదృష్టకరమని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడిక్కడ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

శ్రీ చాగ్లా తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"అసలు ఈ విషయంలో ఎవరికైనా ప్రశ్న ఏమిటి ? మనకు ఆ ఇస్లామ్ శిఖరాగ్ర సభతో సంబంధం ఏమిటి ? అది కేవలం మత సంబంధమైన సమావేశం. దానికి ముస్లిం దేశాలు ఆహ్వానించడం జరిగింది. మనది ముస్లిం దేశమా ? ఆ మాట కొస్తే అధికార యితరమైన మతం కలిగినట్టి దేశమా మనది ?

ఇస్లామ్ శిఖరాగ్ర సభ యది మనదేశం నుంచి భారత్‌ను తొలగించిన్నూ, వార్తలు రావడానికి పూర్వమే శ్రీ చాగ్లా ఈ ప్రకటన చేశారు.

శ్రీ చాగ్లా తమ ప్రకటనలో ఇంకా ఇలా వివరించారు.

"ఇస్లామ్ శిఖరాగ్ర సభకు భారత్ అధికార హోదాలో హాజరు కావడం ఎంతో విచారకరం. దురదృష్టకరమైన విషయం. ఇస్లామ్ సభనుంచి ఆహ్వానం కోసం మనం యాచించాము. ఇందులోనే ప్రధానంగా ఎట్టకేలకు ఏదో ఒక ఆహ్వానం వస్తుందని, వస్తేనే తప్పనిసరిగా రాబత్‌కు పంపుతాము.

భారత్ హాజరు కావడం అవసరమని పూర్తిగా పరిశీలించిన మీదట, భారత్ ప్రతినిధి హాజరు కావటమంటే అంతర్జాతీయ మహాసభ ఇంతవరకు జరుగలేదు.

ఈ మహాసభలో భారత్‌కుఎంతో మన్నన గౌరవం లభించేది. కాని, కాలం మారింది.

ఇస్లామ్ శిఖరాగ్ర సభకు హాజరు కాకుండా భారత్‌ను నిలిపివేయడం విచారకర విషయం.

రామచంద్రారెడ్డి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో కేంద్రప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించాలి. సమస్యలు పరిష్కరించడానికి అవకాశాలు వస్తాయి. అయితే ఆ అవకాశాలు జారవిడిచారు. జనవరి 19 వ్యవధిలో కాగితాలమీదనే ఉంది. సమైక్యతకై విశ్వాసం ఉంటే సమస్యలు పరిష్కరించాలి. ప్రజలు ఆందోళనలు ప్రతిగా సమైక్యభావాలు ఆందోళన లేవదీశారు ఇది పద్ధతి కాదు.

భద్రవా సంఘం, వాంఛూ సంఘం, నవోదయం తర్కవధ్యలో ఉన్నాయి గాని ఆచరణలో ఏమీ జరుగలేదు. 9 నెలలు పిల్లలకు చదువు లేదంటే అపాయకరమైన విషయం. అధికారంలో ఉన్నవారికి ఎక్కడ బాధ్యత ఉంది. చర్చల ద్వారా పరిష్కారానికి ఏమి కృషి చేయలేదు.

ఢిల్లీనుండి వచ్చిన పిదప అరెస్టులు చేశారు. కమ్యూనులు జరిగింది. మూడేళ్ల సంక్షోభ కలిగే విధంగా చర్చలు జరుగలేదు. ముఖ్యమంత్రి పోవాలంటే బ్రహ్మానందరెడ్డి గారు పోవాలని కాదు. ఆ పోవాలో ఆయన ఉన్నారు కావున ఆందోళనకారులు అలా అన్నారు. ముఖ్యమంత్రి వ్యక్తిగతమైనదిగా తీసుకోరాదు.

శాంతిభద్రతల కోసం పోలీసులపై విపరీతమైన ఖర్చు జరుగుతోంది. కాలాలతో సభ జరుగుతోంది. ప్రజాస్వామ్యంలో ఈ విధంగా పరిపాలన చేస్తే సమస్యలు పరిష్కారం కావు. అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో హింసాత్మకులు ప్రవేశించే అవకాశం ఉంటుంది. అయితే హింసాకాండను అందరమూ నిరసించాము.

ఈ ఉద్యమం ఆంధ్రులకు వ్యతిరేకమనుకోవడం పొరపాటు. తెలంగాణా రక్షణలు ఆంధ్ర ప్రయోజనాలకు వ్యతిరేకంకావు.

సమైక్యంగా ఉండాలనుకొన్నా, నేర్పాటు కావాలన్నా చెడ్డసాంప్రదాయాలు, ప్రమాదకరమైన సాంప్రదాయాలు అనుసరించకూడదు. అది ప్రజాస్వామ్యానికి రాష్ట్రానికి మంచిదికాదు. సమస్యలను దాటేసుకుపోదామనే దోరణి సమంజసంకాదు. 1972 లో తిరిగి కాంగ్రెసుకు అధికారంలోకి తీసుకురావలసిన బాధ్యత యీ ప్రభుత్వంపై ఉంది. కాంగ్రెసువాదిగా యిది చెబుతున్నాను. ప్రజా సమితి గ్రామాలలో పరిస్థితి చూడమని సవాల్ చేస్తోంది. ముఖ్యమంత్రి అందరికీ సమాధానం చెప్పగలను, సమస్యలు పరిష్కరించగలను అని కుంటే అనుకోవచ్చుంది.

పైకోర్టు ఉత్తర్వులు ఉపసంహరించి కేసులు విడుదల చేశారు. ప్రభుత్వపరమైన విడుదల నేపి కర్యలను ఖండించడం జరుగుతోంది. ప్రజా సంఘాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికయినా అవకాశాలు లేకపోలేదు. ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు పరిష్కరించడంలో జాప్యం దేశానికి నష్టం కలిగించింది.

కొందరు సంఘాలు తొలగించండి అయితే అయినట్లు వచ్చారు. కొందరు సర్వే వచ్చారు. ఇదే మిటో అర్థం కాదు. అక్టోబర్ 10 వ మధ్య ఉద్యమం ప్రారంభిస్తామంటున్నారు. దీని దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలి. శాంతిభద్రతలు సమస్యగాను, పిల్లవిద్యత ఉద్యమంగాను చిత్రించడం సంచితమైనదిగా. వ్యక్తులు కలుసుకొని సమాధానాలు చెప్పవచ్చు. వ్యక్తిగతంగా తీసుకోకూడదు. పార్టీ ప్రజాస్వామ్య శక్తులన్నీ దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలి. ఏకాభిప్రాయ ఎవరుకు వస్తుందో తెలుసుకుని, అవకతవకలను సవరించవలసి ఉంది అని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ కె. అమృతరెడ్డి మాట్లాడుతూ, యీ సమస్యను గురించి ఎన్నిసార్లు ఆలోచించినా, చర్చించినా లాభం లేదని, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటే ఏకైక మార్గమని వారించారు. ఇది ప్రజాఉద్యమం అని, కొంత హింసాకాండ జరిగిందని, శ్రీ పాట్టి శ్రీరాములు చనిపోయినప్పుడు దహనకాండ జరుగలేదా అని ఆయన ప్రశ్నించారు.

ఎవరిమీదో పగతీర్చుకోవడానికి ఉద్యమం జరుగలేదని, మూల సిద్ధాంతం కోసం జరుగుతోందని, రాజకీయ అనిశ్చితితో తెలంగాణా ప్రజల మనస్సులను మారగొంబలేరని శ్రీ అమృతరెడ్డి చెప్పారు.

ఇంటిలో తెల్పుకోవలసిన యీ సమస్యను శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర—తెలంగాణ మధ్య తగవుగా పెట్టారని శ్రీ అమృతరెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులోనే తప్పుడు పునాది పడిందని ఆయన అన్నారు.

రోజురోజుకు స్పర్థలు పెరుగుతాయేగాని తగ్గవని ఆయన చెప్పారు.

"మేము నెరుకబడిలేము. మా డబ్బు మీరు వాడుకున్నారు. మేము చాలమందు ఉన్నాం. మేము నెరుకబడి ఉన్నామంటూ

రాష్ట్రపతికి కొండా లక్ష్మణ్ వినతిపత్రం

బొక్కారావు చర్చలు

హైదరాబాద్, సెప్టెంబరు 25: తిరుగుబాటు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని, తెలంగాణా ఉద్యమానికి కారణాలు వివరించి, ఒక వినతి పత్రం ఏమర్పించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయడం ఎక్కువే సమస్యకు పరిష్కార కార్యక్రమం రాష్ట్రపతి శ్రీ లక్ష్మణ్ దృష్టికి తెచ్చినట్లు తెలిసింది.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ పోక్కారావు మాదా రాష్ట్రపతిని ఈ విషయాన్ని కలుసుకున్నారు. తెలంగాణా ప్రాంతంలో తాజా పరిస్థితి ఈ, ఆ పరిస్థితిని గూర్చి తమ అంచనాలను, పరిష్కార మార్గాలను రాష్ట్రపతికి లక్ష్మణ్ వివరించినట్లు తెలిసింది.

శ్రీ పోక్కారావు సోమవారం ఢిల్లీలో కలుసుకుంటారని రాష్ట్రపతి ఢిల్లీలో కలుసుకుంటారు.

—:o:—

గూడ్సు రైలుకు ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 25: దోబీచెరువు, సంధ్యా థియేటర్‌గేట్ సెక్షన్‌లో రంగాపురం, కోఠిచర్ల మధ్య నిన్న ఒక గూడ్సురైలు పట్టాలు తప్పిన పరిణామంగా రైళ్ళ రాకపోకలకు ఆటంకం కల్గింది. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

మీ సామభూతి కోర్కెలంటేలేదు అని శ్రీ అమృతరెడ్డి పేర్కొన్నారు.

ఇంత జరిగిన తరువాత కలసి ఉండడం కష్టం. మనసు కాలింది. గౌరవంగా—స్వతంత్ర పౌరులుగా ప్రత్యేకతాయి చిన్న రాష్ట్రమైనా పరవాలేదు. ఈ ఉద్యమానికి బలం యిచ్చినది, ప్రోత్సాహం యిచ్చినది ముఖ్యమంత్రి. పోరాటం కొనసాగుతుంది. ప్రజలలో అసంతృప్తి బాగా ఉంది ముఖ్యమంత్రి మూలంగా ప్రజలు ప్రేరేపితులు అవుతున్నారు. ప్రజాస్వామ్యవాదిగా అయిన వైదొలగాలి. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు మినహా గత్యంతరం లేదని శ్రీ అమృతరెడ్డి వక్కాణించారు.

ఇదే తరుణం... రంగయ్య ఎరువు వెయ్యడానికి పొలానికి వెడుతున్నాడు...

ఫ్యాక్టమ్‌ఫాస్ వేస్తే ఇబ్బడి ముబ్బడి పంట పండుతుందని రంగయ్యకు తెలుసు... నీళ్లలో అతి తేలికగా కలిసిపోయేందుకు వనరుగా అమోనికల్ రూపంలో నత్రజని, భాస్వరపు ఆమ్లం ఫ్యాక్టమ్‌ఫాస్‌లో చేరివున్నవి. ఇబ్బడి, ముబ్బడి పంటలకు—ఫ్యాక్టమ్‌ఫాస్.

ఫ్యాక్టమ్‌ఫాస్

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్, కేరళ.
సేలిక్రా ఆఫీస్: పాపూర్‌వాడ, పో.బా. నెం. 31,
హైద్రాబాద్-4. ఆం.ప్ర.
కోస్తా ఆంధ్ర, రాయలసీమలో డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ సైమార్ ఫెర్టిలైజర్స్ కంపెనీ,
విజయవాడ మరియు గుంటూరు.

FACT

Criterion FT 2201Te

కావలసినవారు లేరు

చింతలపాటి ఆదినారాయణ కాయప్రసాద్

పేరు 16-8-69 న తిరుపతికి కార్డు ఆర్డు తీసుకొని వెళ్ళియున్నారు. యింతవరకు వీరు యింటికి రాలేదు. వీరి ఆచూకీ తెలియగోరు వారందరు వీరిని అంతా బాధ పడుచున్నారు. వీరి ఆచూకీ తెలిసినవారు తెలియజేయగలరు. వీరి అమ్మగారు చనిపోయారు. వీరి నాన్నగారు యింటికి రాలేదు. అడ్రసు తెలిసిన దయచేసి వ్రాయగలరు.

ఎలమర్తి రామయ్య, మార్టూరు, తెనాలి-2 పోస్టు నం. 97

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పుస్తకాలు ఇవ్వబడును. వైద్యంచేయుటకు సర్టిఫికెట్టుమరియు 'B' రిజిస్ట్రేషను సంపాదించ సంకల్పించువారు కూడ ఇదివరకే ఉపయోగపడినది. వివరములకు తెలుపు ప్రస్పెక్టస్ కొరకు ఈ దిగువ యుడ్రసును వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

ఉద్యోగములు

నెలకు రు. 650 జీతము లేక మంచి కమిషన్ పద్ధతి మీద జపాన్ ఆర్టు పీరలు, పెరిలిన్ నూలుండలు, రెడిమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, టైస్, స్టైయిన్‌లెస్‌స్టీల్ పాత్రలకు ఆర్డర్లు సంపాదించుటకు సేల్సుమెన్ కావలెను. శాంపిల్సుకు వ్రాయగోరదమైనది.

JAPAN AGENCIES (APM-5)
P. Box 1194, DELHI—6.

మద్రాసు సిటీ సివిల్ కోర్టు

O. S. No. 5553/1968

వాది: టి. కేశవులు, సోల్ ప్రొప్రయిటర్, టి. యల్. వి. కంపెనీ.

ప్రతివాదులు: 1, 3 & 5 గోకులదాస్ ఎక్స్‌పోర్ట్ వారిపై (1) జి. వి. రమణయ్య (2) బాబా రావులు (3) జి. రామప్రసాద్, చిరాల.

రు. 2652 మరియు వడ్డీలు రాబట్టు కొనుటకై దాఖలు చేయబడిన పై దావా విచారణకై తేది 27-9-69 న॥ 11 గంటలకు 1 వ ఆర్డినెంటు కోర్టు హాలులో నిర్ణయించబడియున్నది.

పి. వి. సుబ్రహ్మణ్యం,
వారి తరపు అడ్వకేటు, మద్రాస్.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

జాయింట్ మేనేజర్ (పోర్టు ఆపరేషన్స్) ఆఫీసు, 108 ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

టెండరు నోటీసు

నం. F. 2(7)/69 తేది 22-9-69

విశాఖపట్నం పోర్టునందు భీమునిపట్నం నందలి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గిడ్డంగులకు యూరియా రవాణా చేయుటకు కంట్రాక్టర్లను తేది 7—10—69 నుండి గాని లేక అటుతరువాత తీర్మానించబడు తేదీ నుండి రెండు యేండ్ల కాలమువరకు లుదే షరతులు మరియు నిబంధనలకు లోబడి, మరొక యే దాదివరకు పొడిగించే హక్కుతో, కంట్రాక్టర్లను నియమించుటకు సీల్డు టెండర్లను, ది జాయింట్ మేనేజర్ (పోర్టు ఆపరేషన్స్) మద్రాస్ వారిచే, ఫుడ్ కార్పొరేషన్ వారి తరపున, వారికొరకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారము సెట్టు (యితరులకు మార్చకూడదు) ఖరీదు క్రింద రు. 15/— (రూపాయల పదిహేను మాత్రం) జాయింట్ మేనేజరు (పోర్టు ఆపరేషన్స్), 108, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారి ఆఫీసులో గాని లేక సీనియర్ డెప్యూటీ మేనేజర్ (ఫుడ్ ఆపరేషన్స్) విశాఖపట్నం వారి ఆఫీసులో గాని వెల్లించి (ఉచితము జమరాదు) పొందవచ్చును. పూర్తిగా భర్తీచేసిన టెండరు ఫారములు తేది 3—10—69 సాయంత్రము 2 గంటలకోగా పై ఆఫీసునకు చేరునట్లు పంపవలెను. టెండర్లు ఆదేరోజు సా॥ 3—00గంటలకు తెరువబడును.

ప్రతి టెండరుతో, ధరావతు క్రింద రు. 3,000 (రూపాయలు మూడు వేలు మాత్రం)లకు స్టేట్ బ్యాంక్‌లో లేక మరి యే యితర షెడ్యూలు బ్యాంకు నుండిగాని డిమాండ్ డ్రాఫ్ట్, లేక డిపాజిట్ ఆఫ్ కాల్ రసీదు పంపి జతపర్చి పంపవలెను. ధరావతు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరించబడవు.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone : 5667, 5223.